జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





కృష్ణ మంగళవారం 10 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 47 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాలు

- ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తోంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామన్న సీఎం
- ట్యాంపరింగ్ జరగకుండా కొత్త పాసుపుస్తకాలు
- కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని స్పష్టం
- ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు
- భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ
- నంద్యాల జిల్లా కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ముఖ్యమంత్రి
- ప్రజలు అభిమానించే పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు




**అమరావతి :**

ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ ట్యాంపరింగ్ జరగకుండా కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్‌తో ఇచ్చే పాసు పుస్తకాలతో ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తోందన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చుతాం: ప్రజలు అభిమానించే పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సుస్థిరమైన పాలనతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో ప్రజలపై భారం మోపిందన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచమని

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్

- తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం
- తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్
- రూ.294 కోట్లతో కృష్ణా నదికి వరద రక్షణ గోడ నిర్మాణం
- 50 వేల మందికి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం
- పైల్-రాఫ్ట్ టెక్నాలజీతో భూకంపాలను తట్టుకునేలా నిర్మాణం
- నులకపేటలో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**అమరావతి :**

ఏపీ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మరో కీలక హామీని నెరవేర్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ (వరద రక్షణ గోడ) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ. 294.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం.ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నది కుడి వైపున 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు ఈ గోడను నిర్మించనున్నారు. సాధారణ గోడలా కాకుండా భూమిలోకి 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, ఆధునిక పైల్-రాఫ్ట్ సాంకేతికతతో దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 15 లక్షల క్యూసెక్కుల



## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు

- టాప్-3 ఏపీ నుంచే!
- దేశంలో 14 మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లుగా గుర్తింపు
- అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలు ఏపీ ఎమ్మెల్యేలవే
- రూ.716 కోట్లతో టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొదటి స్థానం
- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 10 శాతమేనన్న ఏడీఆర్
- తెలంగాణతో పోలిస్తే ఏపీ మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి చాలా అధికం

**అమరావతి :**

దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసిన నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) 14 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలనూ ఏపీకి చెందిన ఎమ్మెల్యేలే కైవసం చేసుకోవడం గమనార్హం. వీరిలో టీడీపీకి చెందిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ.716 కోట్ల ఆస్తితో దేశంలోనే అత్యంత సంపన్న మహిళా ప్రజాప్రతినిధిగా మొదటి స్థానంలో నిలిచారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడీఆర్ 'విమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసింది. ఈ నివేదిక ప్రకారం రూ.716 కోట్ల ఆస్తితో - మిగతా 2 లో

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్

- ఇరాన్ యుద్ధనౌకకు కొచ్చిలో ఆశ్రయం కల్పించడంపై భారత్‌కు టెహ్రాన్ కృతజ్ఞతలు
- రాజ్యసభలో పశ్చిమాసియా పరిణామాలపై కీలక ప్రకటన చేసిన జైశంకర్
- సాంకేతిక సమస్యల కారణంగా మానవతా దృక్పథంతోనే అనుమతి ఇచ్చామన్న మంత్రి
- శాంతియుత వాతావరణం, ఇంధన భద్రత, భారతీయుల రక్షణే తమ ప్రాధాన్యమని స్పష్టీకరణ
- సభలో విపక్షాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడిన జేపీ నడ్డా



**ఢిల్లీ :**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. సోమవారం నాడు రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక




## బంగ్లాదేశ్‌లో హిందూ బాలుడి దారుణ హత్య

- బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై కొనసాగుతున్న దాడులు
- ఫెనీ జిల్లాలో 16 ఏళ్ల హిందూ బాలుడి దారుణ హత్య
- ఆటోను ఎత్తుకెళ్లేందుకు యత్నించిన దుండగులు
- అడ్డుకున్న బాలుడిని హైవేపై వాహనం కిందకి తోసేయడంతో మృతి
- విచారణ చేపట్టిన బంగ్లాదేశ్ పోలీసులు




## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా
- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్
- ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్
- రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య

## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ వర్సిటీల నిర్మాణాలు
- క్రీడా శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలని ఆదేశం
- మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యమన్న సీఎం
- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలన్న రేవంత్



**హైదరాబాద్ :**

క్రీడా శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటు, ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వర్సిటీల నిర్మాణంపై చర్చించారు.అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు : అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ వర్సిటీల నిర్మాణాలు ఉండాలని, గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని - మిగతా 2 లో




## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

- ప్రభుత్వానికి కవిత వార్నింగ్
- ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత
- టూరిజం రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి
- కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్
- పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని స్పష్టీకరణ

## రాజ్యసభ ఎంపీల ఎన్నిక ఏకగ్రీవం

- రాజ్యసభ ఎంపీలుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం
- తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు
- నిబంధన ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో స్క్రూటినీ దశలోనే సాయన్న నామినేషన్ తిరస్కరణ
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు
- మొదటిసారి ఎంపీగా వేం నరేందర్ రెడ్డి
- అభిషేక్ మను సింఘ్వీ దేశంలో అత్యంత సీనియర్ న్యాయవాదుల్లో ఒకరు
- వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగే వరకు సీఎం సలహాదారుగా కొనసాగారు
- కాంగ్రెస్ పార్టీలో 16 మంది ఆశావహులు ఉన్నప్పటికీ వేం నరేందర్ రెడ్డినే అదృష్టం వరించింది



**హైదరాబాద్ :**

తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. దీంతో ఈనెల 16న నిర్వహించాల్సిన ఎన్నికల పోలింగ్ కూడా నిర్వహించాల్సిన పనిలేకుండా పోయింది.కాంగ్రెస్ పార్టీ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సాయన్న నామినేషన్ వేశారు. నిబంధన ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో స్క్రూటినీ దశలోనే సాయన్న నామినేషన్ తిరస్కరణకు గురైంది. కాంగ్రెస్ తరఫున బరిలో దిగిన ఇద్దరు ఏకగ్రీవం కావడానికి మార్గం మరింత సుగమం అయింది. అభిషేక్ మను సింఘ్వీ దేశంలో అత్యంత సీనియర్ న్యాయవాదుల్లో ఒకరు. ఏఐసీసీ కోటా కింద తెలంగాణ నుంచి మరొకసారి ఆయనకు కాంగ్రెస్ అవకాశం కల్పించింది. - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఇరాన్ ధ్వంసం కావచ్చు కానీ ఒంటరిగా కాదు!



అమెరికాఇజ్రాయెల్ క్షిపణి దాడుల్లో తొలిరోజే చనిపోయిన సయ్యిద్ అలీ హుసైనీ ఖమేనీ గొప్ప ప్రజాదరణ పొందిన నేత ఏమీకాదు. నిస్సందేహంగా అతనొక నియంత. కానీ, అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా సామ్రాజ్యవాదానికి పచ్చి వ్యతిరేకి. ఇరాన్ చమురు కొనే దేశాలు ఆ మొత్తాన్ని తమ దేశ కరెన్సీలో చెల్లించవచ్చని పెద్ద ఆఫర్ ఇచ్చినవాడు, అమెరికా ఆర్థిక మనుగడకు ప్రాణప్రదమైన డాలర్ ఆధిపత్యానికి గట్టి సవాలు విసిరినవాడు ఖమేనీ. ఇరాక్ సద్దాం హుస్సేన్, లిబియా ముఅమ్మర్ గడాఫీల దారిలో అలీ ఖమేనీ కూడా ఇప్పుడు అమరవీరుల జాబితాలో చేరాడు. అంతర్జాతీయ చమురు వనరుల మీద అమెరికా గుత్తాధిపత్యాన్ని సాగించాలనుకుంటున్నది. అందులో భాగంగా రెండు నెలల క్రితం సైనిక చర్య ద్వారా వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోరెస్‌లను కిడ్నాప్ చేసి అమెరికా జైలులో బంధించడాన్ని ప్రపంచం చూసింది. ఆ తరువాతి వంతు ఇరాన్ అగ్రనేతదే అని ప్రపంచం మొత్తానికీ తెలుసు. అలీ ఖమేనీకి కూడా తెలుసు. అయినా, అతడు భయపడలేదు. అమెరికాకు సరెండర్ కాలేదు. ఓ ట్రేడ్ డీల్ చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను అమెరికాకు తాకట్టుపెట్టలేదు. భార్యా పిల్లలతో సహా చనిపోవడానికి సిద్ధపడ్డాడు; చనిపోయాడు. భారత ముస్లింలలో సున్నీలు 85 శాతం, షియాలు 15 శాతం. నేటి ఇరాన్ జనాభాలో షియాలు 9095 శాతం. సున్నీలు 510 శాతం. ధార్మిక శాఖా భేదాల ప్రకారం, భారత ముస్లింలు ఇరాన్‌ను వ్యతిరేకించాలి; సౌదీ అరేబియాను సమర్థించాలి. కానీ అలా జరగడం లేదు. భారత ముస్లింలు మాత్రమే కాదు, ప్రపంచ ముస్లింలు ఇప్పుడు సౌదీ అరేబియాను వ్యతిరేకిస్తూ ఇరాన్ పక్షం వహిస్తున్నారు! ఇక్కడ ధార్మిక శాఖా భేదాలకన్నా అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రధానంగా మారింది. ఇరాన్ ఇవ్వాళ అమెరికాఇజ్రాయెల్ కూటమితో మాత్రమే పోరాడడం లేదు. అమెరికాకు సైనిక స్థావరాలు ఏర్పాటు చేసిన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్, కువైట్, ఖతర్, జోర్డాన్ తదితర ముస్లిం దేశాలతోనూ ఒకే సందర్భంలో పోరాడుతోంది. ఇరాక్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడి ప్రభుత్వం ఈ యుద్ధానికి దూరంగా ఉండాలనుకుంటున్నది. అయితే, అక్కడి సైన్యం మీద ప్రభుత్వానికి పెద్దగా పట్టులేదు. అది ఇరాన్ పక్షం వహించాలనుకుంటున్నది. అదీగాక ఇరాక్‌లోని కతీబ్ హిజ్బొల్లా వంటి తీవ్రవాద సంస్థలు కూడా అమెరికా వ్యతిరేకతతో ఇరాన్‌కు మద్దతు పలుకుతున్నాయి. ఇరాన్‌లో చైనా పెట్టుబడులున్నాయి. ఆ దేశంతో భౌగోళిక, రాజకీయ అవసరాలున్నాయి. అయినప్పటికీ అమెరికాతో నేరుగా ఢీకొనడానికి చైనా సిద్ధంగా లేదు. అమెరికా దురుసుతనం మీద పరిమిత నిరసనను వ్యక్తం చేసి ఊరుకుంది. ఉక్రెయిన్ యుద్ధంలో మునిగి ఉన్న రష్యా సైతం తన మిత్రదేశమైన ఇరాన్‌కు ప్రత్యక్ష సహకారం అందించే స్థితిలో లేదు. కంటి తుడుపుగా మద్దతిచ్చి సరిపెట్టుకుంది. యుద్ధం వల్ల చమురు ధరలు పెరుగుతాయి కాబట్టి, అలా అందివచ్చిన అవకాశాన్ని వాడుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. ఇరాక్‌ను ధ్వంసం చేయాలనుకున్నప్పుడు సద్దామ్ హుస్సేన్ జీవరసాయన ఆయుధాలను తయారు చేసి ప్రపంచ వినాశనానికి కుట్ర చేస్తున్నాడని అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్, యూకే ప్రధాని టోనీ బ్లెయిర్ తెగ ప్రచారం చేశారు. సద్దాం హుస్సేను ఉరి తీశాక, ఇరాక్ అంతటా వెతికినా అలాంటి ఆయుధాల జాడ ఎక్కడా కనిపించలేదు. వెనెజువెలా చమురును స్వాధీనం చేసుకోవాలనుకున్నప్పుడు ఆ దేశాధ్యక్షుడు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నాడని అమెరికా ప్రచారం చేసింది. ఆ సంప్రదాయంలోనే ఇరాన్ అణ్వాయుధాలను పెద్ద ఎత్తున సిద్ధం చేస్తున్నట్టు కొన్నాళ్ళుగా అమెరికా ప్రచారం చేస్తున్నది. ఏకంగా దేశాధినేత చనిపోయినా సరే, వైరి దేశాలపై ఇరాన్ ఇప్పటిదాకా అణ్వాయుధాలను ప్రయోగించలేదంటే అర్థం ఏమిటి? అబద్ధాలను ప్రచారం చేయడంలో డొనాల్డ్ ట్రంప్ గత అమెరికా అధ్యక్షులందర్నీ మించిపోయారు. తానే ప్రపంచ పోలీసు, ప్రపంచ జడ్జి అనుకుంటున్నారు. ఇప్పుడైతే మరీనూ, తానో ప్రపంచ మొనగాడు అనుకుంటున్నారు. యుద్ధాలు మొదలుపెట్టడం సులభం; ముగించడం కష్టం. యుద్ధాలను మొదలు పెట్టినవారి లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పడం కూడా కష్టమే. చరిత్ర చెప్పేది ఒకటే పెద్ద యుద్ధాలు ప్రత్యర్థిని మాత్రమే కాదు, ప్రారంభించిన వారినీ మార్చేస్తాయి. అమెరికాకు వియత్నాం ఎలా గుణపాఠమైందో, ఈ యుద్ధం


## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్

**మొదటిపేజీ తరువాయి –** పూర్తయితే తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ సహా పలు లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 50 వేల మంది ప్రజల వరద కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. అంతేకాకుండా అమరావతిలోని కొన్ని ప్రాంతాలకు, జాతీయ రహదారి 65కు కూడా ఈ గోడ రక్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలతో పాటు మంత్రి లోకేశ్ నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు

**మొదటిపేజీ తరువాయి –** ప్రశాంతి రెడ్డి మొదటి స్థానంలో ఉండగా, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. ఇక, నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ 14 మంది మహిళా బిలియనీర్ల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఈ నివేదిక చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 4,666 మంది ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) మహిళలు కేవలం 464 మంది (10 శాతం) మాత్రమే ఉన్నారని తెలిపింది. లోక్‌సభలోని 543 మంది ఎంపీలలో 74 మంది మహిళలు ఉండగా, దేశంలోని 4,123 మంది ఎమ్మెల్యేలలో 390 మంది మహిళలున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విషయంలోనూ ఏడీఆర్ ఆసక్తికరమైన పోలికను చూపింది. ఏపీలో ఉన్న 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.74 కోట్లుగా ఉండగా, తెలంగాణలోని 11 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి కేవలం రూ.14 కోట్లుగానే ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. మొత్తం మీద ఒకవైపు మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో ఉన్న కొద్దిమంది మహిళల్లో కొందరు అత్యంత సంపన్నులుగా ఉండటం ఈ నివేదిక ద్వారా స్పష్టమైంది.

## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి



**మొదటిపేజీ తరువాయి –** అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం, డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. 3 స్టేడియాలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం ఆధునికీకరించాలని, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియాన్ని ఆధునికీకరించాలని, భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునికీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రీడా శాఖ సమీక్షలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్జ్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాలు



**మొదటిపేజీ తరువాయి –** ప్రజలకు చంద్రబాబు హామీ ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమగా మార్చి, ఉద్యానవనంగా చేసి చూపిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ కుంభకోణాలే. ముఠాలు వద్దు గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయి లో మార్కెట్ కల్పిస్తాం. ఆనాడు ఐటీ యుగం, ఇవాళ ఏఐ యుగం: ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు ఉంటారని, నాడు ఐటీని అభివృద్ధి చేయడం వల్ల చాలామందికి ప్రయోజనం చేకూరిందని సీఎం అన్నారు. ఆనాడు ఐటీ యుగం, ఇవాళ ఏఐ యుగం అని చంద్రబాబు వివరించారు. ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. జనాభా ఉంటేనే ఏదైనా: దేశంలో ఇదివరకు పెద్ద కుటుంబాలు ఉండేవని, దాన్నే ఆస్తిగా భావించేవాళ్లని సీఎం అన్నారు. ఇప్పుడు కుటుంబాలు కుచించుకు పోయాయని గతంలో తానూ కుటుంబ నియంత్రణను ప్రోత్సహించానని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు కాలం మారిందని, పరిస్థితులు మారాయని జనాభా ఉంటేనే ఏదైనా ఉపయో గించుకునేందుకు వీలుంటుందని సీఎం

# రాజ్యసభ ఎంపీల ఎన్నిక ఏకగ్రీవం

**మొదటిపేజీ తరువాయి –** వేం నరేందర్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో నరేందర్ రెడ్డికి రాజ్యసభ ఎంపీ పదవి రావడానికి ముఖ్యమంత్రే ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగే వరకు సీఎం సలహాదారుగా కొనసాగారు. నామినేషన్ నిబంధనల మేరకు ఆయన ముఖ్యమంత్రి సలహాదారు పదవికి రాజీనామా చేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో ఏకంగా 16 మంది ఆశావహులు ఉన్నప్పటికీ వేం నరేందర్ రెడ్డినే అదృష్టం వరించింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు అంతా ముక్తకంఠంతో మద్దతు పలకడంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు అయ్యేట్లు చేశారు. వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామవాసి. 67 ఏళ్ల వయస్సున్న నరేందర్ రెడ్డికి రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. 2004లో మహబూబాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. నరేందర్ రెడ్డి దాఖలు చేసిన అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పులను వెల్లడించారు. తన వార్షికాదాయం రూ.6 లక్షలుగా చూపారు. 2024-25 ఆర్థిక ఏడాదికి రూ. 22 లక్షలకు పెరిగింది. ఆయన సతీమణి ఆదాయం రూ.10 లక్షలపైన ఉన్నట్లు పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ ద్వారా మరో రూ.12 లక్షల ఆదాయం ఉన్నట్లు తెలిపారు. అంతా కలిపితే కుటుంబం మొత్తం వార్షిక ఆదాయం దాదాపు రూ.45 లక్షలుగా పేర్కొన్నారు. మొదటి నుంచీ టీడీపీలో ఉన్న వేం నరేందర్ రెడ్డికి రేవంత్ రెడ్డి కూడా ఆ పార్టీలో చేరాక ఆయనతో దగ్గరి సాన్నిహిత్యం ఏర్పడింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే ప్రక్రియలో నరేందర్ రెడ్డి నాటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్ రెడ్డి వెన్నంటే ఉన్నారు. ఆర్థికసాయం దగ్గరి నుంచి మొదలుకొంటే అన్నింటిలో తోడున్నారని రాజకీయవర్గాల వారు మాట్లాడుకుంటుంటారు. గతంలోనే నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయాలని సీఎం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీలో పదవులు తక్కువగా పోటీ ఎక్కువ. ఎంతంటే ఒక్క రాజ్యసభ సీటుకు ఏకంగా 16 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోటీ పడ్డారంటే అర్థం చేసుకోవచ్చు.



# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్

**మొదటిపేజీ తరువాయి –** సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు



# బంగ్లాదేశ్‌లో హిందూ బాలుడి దారుణ హత్య

**మొదటిపేజీ తరువాయి –** బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఫెనీ జిల్లాలో ఆటోను దొంగిలించేందుకు యత్నించిన కొందరు దుండగులు, 16 ఏళ్ల హిందూ బాలుడిని దారుణంగా హత్య చేశారు. ఢాకా-చిట్టగాంగ్ హైవేపై లాల్‌పోల్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మృతుడిని శాంతో కుమార్ సాహాగా గుర్తించారు. స్థానిక మీడియా 'జాగోన్యూస్24' కథనం ప్రకారం.. మియాజీ ఫిల్లింగ్ స్టేషన్ ముందు ఆటోలో ప్రయాణికుడి కోసం శాంతో ఎదురుచూస్తున్నాడు. కాసేపటికి కొందరు దుండగులు అతడిపై దాడి చేసి, ఆటోను లాక్కునే క్రమంలో హైవే పక్కన ఉన్న కల్వర్టు కిందకి విసిరేశారు. అక్కడి నుంచి తేరుకుని దొంగలను వెంబడించిన శాంతోను వారు కదులుతున్న వాహనం కిందకి తోసేశారు. దీంతో వాహనం ఢీకొని బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. రాత్రి వరకు బాలుడి ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తుండగా, తెలిసిన ఆటో డ్రైవర్ ద్వారా సమాచారం అందినట్లు శాంతో బంధువులు తెలిపారు. ప్రయాణికులను ఎక్కించుకున్న ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తే నిందితులను గుర్తించవచ్చని వారు కోరుతున్నారు. ఇఫ్తార్ సమయంలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని ఆసరాగా తీసుకుని బాలుడిని టార్గెట్ చేసి ఆటోను హైజాక్ చేశారని వారు ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో కొత్తగా ఏర్పడిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్ పీ) ప్రభుత్వ హయాంలోనూ హిందూ వర్గాలపై దాడులు



ఆందోళనకరంగా పెరుగుతుండటం గమనార్హం. గతంలో మహమ్మద్

## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు



**మొదటిపేజీ తరువాయి –** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి



## రూ.1000 కోట్లు పంపిస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి –** 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు. "నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు

## సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు..!



**మార్చి09: ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్ :** బిజెపి మారేడిమిల్లి మండల ప్రెసిడెంట్ బి లోకేష్ విజయ్ కుమార్ ఈరోజు మహిళల మహిళల దినోత్సవం ఆయన మాట్లాడు తూమహిళా శక్తికి సాటిలేదు.. ప్రతి అడుగులో ధైర్యం, ప్రతి సంకల్పంలో దృఢత్వం వెలకట్ట లేనివి.సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కేవలం కీలకమే కాదు.. అది అద్భుతమైన మార్పుకు నాంది.మన ఆడబిడ్డల భద్రత, గౌరవం మరియు సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తూ.. వారి కలలు సాకారమయ్యే దిశగా అడుగులు వేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేద్దాం.. నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుదాం.

## ఆధార్ కేంద్రంలోని సేవలను ఉపయోగించుకోండి



**(నార్పల ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 09) :** అనంతపురం జిల్లా నార్పల మండలం లోని నార్పల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నుండి నాలుగు రోజులపాటు ఆధార్ అప్డేట్ మరియు కొత్త ఆధార్ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించబడుతున్నది.కాబట్టి ఆధార్ కార్డులో మార్పులు చేయించుకోవాల్సిన వారు, కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయించుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొవాల్సిన వారు నార్పల గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవలసిందిగా తెలియ జేయడమైనది.అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలి.

## మహిళా హక్కులు పరిరక్షణ కై -ఉద్యమించాలి







**కూనవరం మార్చి 9 ( ప్రజా జ్యోతి ) :** కూనవరం మండల కేంద్రంలోని కోతులు గుట్ట ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐద్వా, యు. టి.ఎఫ్, అంగన్వాడీ, ఆశలు, ఆరోగ్యం శాఖ, ఆయా, సానిటరీ,ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో యం. విజయ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జి. సి. డి. ఒ అధికారి యం. కవిత మాట్లాడుతూ మహిళా హక్కులు పరిరక్షణ కై మహిళా మణులు ముందు ఉండాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జడ్పిటిసి శ్రీమతి గుజ్జా. విజయ గారు మాట్లాడుతూ మహిళాలు ఇంటికే పరిమితం కాకుండా సమాజం లో జరగుతున్న విషయాలు పై అవగాహన కల్గి ఉండాలని తెలిపారు.అలాగే యు. టి. ఎఫ్. మహిళా కార్యదర్శి యం. ప్రమీల మాట్లాడుతూ మహిళా దినోత్సవ అవశ్యకతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు సుధారాణి, అంగన్వాడీ మండల అధ్యక్షురాలు తెల్లం. ముత్తమ్మ, కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, యం. డి. యం. వర్కర్స్ అధ్యక్షులు మండకం. భద్రమ్మ, ఆరోగ్య కార్యకర్తలు రాధా, వెంకటమ్మ, కె. జి. బి. వి. ప్రిన్సిపాల్ యస్. స్వరాజ్యం, ఎ. పి. టి. డబ్ల్యూ. ఆర్. ఎస్. వైస్. ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయినీలు శాంతి, దుర్గ, కుమారి పాల్గొన్నారు.

## మండలంలోని మహిళలకు ప్రీ బస్సు సౌకర్యం కల్పించి, బస్సుల సంఖ్య పెంచాలి.

... సిపిఎం

జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య





**కూనవరం మార్చి 9 ( ప్రజా జ్యోతి ) :** పోలవరం జిల్లా కూనవరం మండలంలోని రేగు లపాడు, ముల్లూరు గ్రామాల్లో జరిగిన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ 6 గ్యారంటీ లు అమలు చేశాం అని గొప్పలు చెప్పుకొనే కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఏ గ్యారంటీ అందే విధంగా చేయడం లేదని విమర్శించారు.ప్రీ బస్సులు ఈ నాలుగు మండల లో ఎక్కడ తిరుగుతున్నాయని మహిళలు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే తిరుగుతున్న బస్సులు ను తగ్గించారని దీనికి అధికార్లు గాని కూటమి ప్రభుత్వం గానీ సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. 2014 లో రాష్ట్ర విభజన సమయంలో చిం తూరు లో అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చింతూరు లో బస్ డిపో ఏర్పాటు చేస్తాను అని ప్రకటించి ఇప్పటికీ డిపో ఏర్పాటు చెయ్యలేదని అన్నారు. దీని బట్టి ఈ ప్రాంత ప్రజలకు ఉట్టి మాటలు చెప్పడం తప్ప చేతలు కనిపించటం లేదని విమర్శించారు. విలీన మండలాల ప్రజలపై ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తుందని ఎద్దేవా చేసారు. ఇప్పటికైన ప్రభుత్వం విలీన మండలాల ప్రజలకు మహిళకు న్యాయం చేయకపోతే ప్రజల భాగస్వామ్యంతో పోరాటం చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరావు మండల కమిటీ సభ్యులు సర్పంచ్ రామారావు.బి.సుబ్బయ్య, శాఖ సభ్యులు గుండం బాబురావు. సీనియర్ పార్టీ సభ్యులు నానుపల్లి వెంకటేశ్వరావు, సవలం బజారు,గిరిజన సంఘం బొగ్గా రామారావు మరియు కూటూరు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ పైదా రామయ్య, శీలం పిచ్చయ్య ఉయిక నారాయణ, పైదా వెంకయ్య,కట్టం ప్రభాకర్ వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి మండలంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి జెండా రెపరెప

**మార్చి09: ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్ :** మారేడుమిల్లి మండలంలో మహిళా దినోత్సవ సందర్భంగా పోలవరం జిల్లా ఉపాధ్యక్షులు ఏగి వీర్రాజు గారు మారేడుమిల్లి మండల ప్రెసిడెంట్ బి లోకేష్ మారేడుమిల్లి సెక్రెటరీ ఏగి సాంబశివ రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా బిజెపి నాయకులను అధ్యక్షులను ఆహ్వానించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఐ వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలవరం జిల్లాలో ఉన్న మండలాల్లో ఓ బి సి మోర్చా ఇన్చార్జి లను వేయడం జరిగింది. మహిళల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యక్షులైన వేగి వీర్రాజు గారు మండల ప్రెసిడెంట్ బి లోకేష్ గారు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మహిళల సాధికార ప్రాముఖ్యత గురించి అలాగే వివిధ పథకాలు వల్ల వచ్చే లబ్ధి గురించి వివరించడమే కాక కార్మికులు వ్యాపారస్తులు చేతివృత్తుల వారు కూడా వినియోగించుకోవాలని కోరడమైనది. మోడీ పథకాలను ఆఖరి శీతులైన దేశానికి చేస్తున్న సేవలు ఆకర్షితులై బీజేపీ ఓబీసీ







మోర్చా ఆధ్వర్యంలో బసవ బుజ్జిగారావు బసవ మణికంఠ సాయి శేఖర్, బసవ లక్ష్మి గణపతి అక్ష్య లింగం, తుమ్మిడి లష్మినారాయణ, గంధం వెక్కన్న, షేక్ కాజ రాంతుళ్ళ, పార్టీలోకి పార్టీ కండువా వేసుకొని పార్టీలో జాయిన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి గంగాధర్ గారు మరియు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి గారు పాల్గొన్నారు సూర్యచంద్రరావు(స్త్రం )జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, మమ్మీ శ్రీను, మురళీ,దుర్గాప్రసాద్, నాగమణి గారు,కారే లక్ష్మీ,అడప సతీష్, గారు గాన జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయిలో గ్రీవెన్స్ ను మరింత బలోపేతం చేయాలి

- : క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి
- : పిజిఆర్ఎస్ మండల స్థాయిలో జరుగుతుంది.. అక్కడికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల్లో నమ్మకం కలగాలి

: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 09) :** మండల స్థాయిలో గ్రీవెన్స్ ను మరింత బలోపేతం చేయాలని, రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ క్లినిక్స్ నందు ఎక్కువ శాతం రెవెన్యూ అంశాలపై అర్జీలు వస్తున్నాయని, వాటి కారణాలపై, వాటి పరిష్కారం క్షేత్ర స్థాయిలో చేయడానికి అవకాశాలపై పలువురు తహశీల్దార్లు, ఆర్డీఓలతో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ మలోలలతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అర్జీలపై సంబంధిత రెవెన్యూ అధికారులు వారి పరిధిలో మెరుగైన సేవలు అందించి నాణ్యతగా పరిష్కరించాలనీ, కోర్టు కేసులు, పరిష్కారానికి చేయడానికి వీలుకాని వాటిని అర్జీదారులకు అర్థమయ్యేలా తెలపాలని, అప్పుడే రెవెన్యూ క్లినిక్స్ కి వచ్చే ఫిర్యాదులు తగ్గుతాయన్నారు. పిజిఆర్ఎస్ మండల స్థాయిలో జరుగుతుంది.. అక్కడికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల్లో నమ్మకం కలగాలన్నారు. మండల స్థాయిలో గ్రీవెన్స్ ఎలా తగ్గించాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల రెవెన్యూ అర్జీలను ఎంతో ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయి రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగేలా పనిచేయాలని, వచ్చే నాలుగు వారాల్లో మండల స్థాయి గ్రీవెన్స్ ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు కలెక్టర్, జేసి దృష్టికి ఆర్డీఓలు, తహసీల్దార్లు తీసువచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్లు, ఆర్డీఓలు క్షేత్ర స్థాయిలో అర్జీదారుల రెవెన్యూ సమస్యలపై బాధ్యతగా పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, పరిష్కారానికి సాధ్యం కానివి, కోర్టులో ఉన్న వాటిపై అర్జీదారులకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఆర్ఓఆర్ కేసులు, జాయింట్ ఎల్పిఎం, మ్యుటేషన్స్ తదితర అంశాలు వారి వారి పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులు చాలా వస్తున్నాయని, వాటికి సంబంధించి అర్జీదారులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వివరించి తెలియజేయాలన్నారు. మెరుగైన సేవలు క్షేత్ర స్థాయిలో అందిస్తే రెవెన్యూ అర్జీలు జిల్లా పీజీఆర్ఎస్ కి వచ్చేవి గణనీయంగా తగ్గుతాయని సూచించారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, ప్రతి వారం ఒక మండలంలో కరెక్షన్స్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ నందు ఎందుకు ఎక్కువ అర్జీలు రావడానికి కారణాలపై, వాటి పరిష్కార చర్యలకు సంబంధించిన సూచనలు, సలహాలపై కలెక్టర్ ఆర్డీఓలు, పలువురు తహసీల్దార్లతో చర్చించారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై పట్టించుకోవడంలేదని, రహదారులు, ఇతర కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారుల పనితీరు మరింత మెరుగుపరచాలన్నారు. వచ్చే సమావేశంలో ఆర్డీఓలు, తహసిల్దారులు వారి నియోజకవర్గ, మండల కేంద్రంలో పీజిఆర్ఎస్ కు హాజరుకావాలని, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ లు కలెక్టరేట్ లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్ లకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని. ఈ సమావేశంలో ఆర్డీఓలు వసంతబాబు, శ్రీనివాస్, ఎస్డీసి పద్మాలత, ఆయా మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు

పట్టు మరియు పత్తి/నూలు చేనేత శిక్షణకు శ్రీకారం

నిరుద్యోగులకు మంచి జీవనోపాధి

ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి

**,,కూనవరం మార్చి 9 ( ప్రజా జ్యోతి ),,** నిరుద్యోగులకు శిక్షణతో కూడిన జీవనోపాధులు కల్పించటంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలం పైడిగూడెం గ్రామంలో ఐటిడిఎ-చింతూరు ఆధ్వర్యంలో పట్టు మరియు పత్తి/నూలు ద్వారా చేనేత వస్త్రాల తయారీ శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచేసిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉందన్నారు. నిరుద్యోగులకు మంచి తర్ఫీదు కల్పించి వారి జీవనోపాదులు మెరుగు పరుచుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా కూనవరం మండలానికి ఈ ప్రత్యేక ప్రాజెక్ట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనిలో ముఖ్యంగా పట్టు మరియు పత్తి నూలు దారాలతో వస్త్రాలు తయారీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో 6 బ్యాచ్లుగా ప్రతీ బ్యాచ్ కి 30 మంది చొప్పున రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా 180 మంది నిరుద్యోగులకు చేనేత విధానము పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇక్కడ ఈ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వర రామచంద్రపురం ఆర్ ఌ ఆర్ లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చాలా మట్టుకు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. ఏ ఒక్క లబ్ధిదారునకు ఎలాంటి నష్టం ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

**కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను :** కార్యకర్తల ప్రతీకష్టంలో అండగా ఉంటానని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. ఇటీవలకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా మండల పార్టీ ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు ని ఆమె ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని నింపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియజేయాలని సూచించారు.

**మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసిన కూటమి శ్రేణులు :** మహిళా సాధికారతకు మహిళల హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెదే పా పార్టీనే అని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలంలో ఆదివారం పర్యటించిన ఆమెకు అడుగడుగున ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె చే కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మహిళా లోకాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు ఎక్కువ అవకాశాలు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కేక్ ఒకటికి ఒకరు తినిపించుకున్నారు. అందరూసంతోషంగా ఉండాలని ఆకర్షించారు.





కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కర రావు కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి భాస్కరరావు, బొర్రా నరేష్ కుమార్, గణేశుల రంజిత్, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మడకం చిన్ని, ఇంటి భాస్కరరావు , దాసరి నాగేశ్వరరావు, ఎం.నాగరాజు, వెంకటేశ్వరరావు, బి.భాస్కర రావు, బీజేపీ ప్రతినిధి నోముల రామారావు , కరక పవన్ కుమార్, జనసేన నాయకులు హేమంత్, నరేంద్ర, బీరక ప్రకాశరావు, చింతూరు ఐటిడిఎ ఏ పీ ఓ రామతులసి, తహసిల్దార్ ధర్మేంద్ర , ఈవో పి ఆర్ డి. జగన్నాథం, వెలుగు ఏ పీ ఓ రాధ అపర్ణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, తెదేపా సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాష్, పాయం రామారావు, సవలం రాజేంద్ర ప్రసాద్, బాచినేని శ్రీకాంత్, స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు

**ఆళ్లగడ్డ మార్చి 09 ప్రజా జ్యోతి న్యూస్ :** టీ 20 ప్రపంచ కప్ ఫైనల్లో న్యూజిలాండ్ పై భారత్ ఘనవిజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని భారత్ క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపేందుకు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో సోమవారం ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ లో కరస్పాండెంట్ ఎన్ శివకుమార్ మరియు సుబ్రహ్మణ్యం వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నాలుగు రోడ్ల కూడలి వరకు వరల్డ్ కప్ విజేతలైన క్రికెట్ టీం బ్యానర్ తో ర్యాలీగా జయహో భారత్ విశ్వ విజేత జయహో భారత్ మాతాకీ జై క్రికెట్ టీం సూర్యకుమార్, సంజు శాంసన్ , అభిషేక్ శర్మ, బూమ్రా, పటేల్ పేరుపేరునా అదుర్స్ అంటూ నినాదాలతో దేశభక్తితో క్రికెట్ విజేతలకు వందనం అభివందన మంటూ ఆనంద






ఉత్సాహాలతో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ రెపరెపలాడుతున్న వివరణ త్రివర్ణ పతాకం విశ్వవిజేత భారత్ అంటూ చరిత్ర సృష్టించాలన్న మేమే చరిత్ర తిరగరాయాలన్న మేమే మాకు ఎవరు ఎదురు వచ్చినా మేము ఎవరికిని ఎదురొచ్చిన విజయం మాదే మాదే మాదే అంటూ క్రికెట్ జట్టును గురించి అభినందిస్తూ అందుకో వందనం కోట్లాది భారత జనహృదయ విజేతలైన మన క్రికెట్ టీంకు అపుస్మ ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ తరఫున, క్రీడాకారుల తరఫున, విద్యార్థుల తరఫున విద్యాసంస్థల తరఫున హృదయపూర్వకమైన అభివందనాలు జయహో భారత్ విశ్వవిజేత జయహో అంటూ సందేశాన్ని ఇవ్వడం జరిగింది.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ వెల్లడి..



**కంబదూరు మార్చి:9(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండలం లోని రాళ్ళ అనంతపురం గ్రామ శివార్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని సీజ్ చేశామని ఎస్ఐ లోకేష్ కుమార్ సోమవారం మీడియాకు తెలిపారు.. చెన్నంపల్లి, నూతిమడుగు గ్రామ శివార్లలోని పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించడం తో , చుట్టుప్రక్కనున్న రైతుల పొలాల్లో వేసిన బోర్లలో నీరు అడుగంటి పోతున్నాయన్న రైతుల పిర్యాదులతో, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు , తరలిస్తున్న ఇసుకను అరికట్టడానికోసం ఈ చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ప్రకృతి సంపద అయిన ఇసుకను తోడేసి, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన ఘంటాపథంగా తెలియ చేశారు..అక్రమంగా ఇసుకను తరలించినట్లు తెలిస్తే 94901 08374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేసి , ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయడానికి మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని కాపాడండి

### సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (ప్రజా జ్యోతి) :** గోపవరం మండలంలోని గోపవరం రెవెన్యూ పొలం 168/1 సర్వే నెంబర్ లోని 49 సెంట్లుకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని అదేవిధంగా 130,1633/1/2 1634/1 సత్య టౌన్షిప్ లో ఆక్రమణకు గురైన రెండవ వెంచర్లో రెండు ఎకరాలకు పైబడిన భూమికి హద్దులు ఏర్పాటు చేసి ఆ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి సుమారు నాలుగు కోట్లకు పైబడి ఆదాయానికి గండి కొట్టిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు సోమవారం ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైన భూముల వివరాలను గోపవరం తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ గారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ముంబై ఎన్హెచ్67 జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ ప్రభుత్వ స్థలం విలువ కోటిన్నరకు పైగా ఉంటుందని అన్నారు గతంలో ప్రభుత్వ స్థలం పక్కనే ఉన్న పట్టా భూమి కలిగి ఉన్న వ్యక్తులు 49 సెంట్లు ప్రభుత్వ భూమిని కూడా కలుపుకొని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారని అయితే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైన విషయం పత్రికల ద్వారా వెలుగులోకి రావడంతో అప్పటి రెవిన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారన్నారు తిరిగి గోపవరం మండలానికి తాసిల్దార్ గా త్రిభువన్ రెడ్డి రావడంతో పక్కన ఉన్న భూమి వ్యక్తులు గల వారి దగ్గర లక్షలాది రూపాయలకు ఒప్పందం కుదుర్చుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు పూనుకున్నారు ప్రభుత్వ భూమి కబ్జాకు సహకరించిన రెవెన్యూ అధికారులు అనే శీర్షికతో కథనం ప్రచురణం కావడంతో జరుగుతున్న పనులను అక్కడికక్కడే కూల్చివేశరన్నారు 1633/1/2,1634/1 ఉన్న ప్రభుత్వ భూమిని పక్కనే భూమి కలిగిన ప్రజాప్రతినిధుల అనే పేరు చెప్పుకుంటున్న ఓ నాయకుడు ఆ భూమిని కలుపుకొని అధికార పార్టీ నాయకుడు ఓ ఉన్నత స్థాయి అధికారి కోటి రూపాయల వరకు డీల్



కుదిరించి కోటి రూపాయలను ఓ నాయకుడు 50 లక్షలు నలుగురు నాయకులు ఐదు లక్షల చొప్పున ఒక అధికారి 30 లక్షల చొప్పున పంచుకున్నారని ఈ సమాచారం బయట వాపోతుందని వారన్నారు కోటి రూపాయలు గోల్మాల్ జరగకపోతే ఆయన వెంచర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని చుట్టూ కంచవేసి హెచ్చరిక బోర్డును ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన రెవిన్యూ అధికారులే పంచాయతీలు చేసి ముడుపులి పిచ్చడం ఆ ముడుపుల్లో తనకు వాటా పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని సమాదానం చెప్పాలని వారన్నారు తక్షణమే ఆక్రమిత భూముల కు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని లేని పక్షంలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరిక చేశారు.

**స్పందించిన గోపవరం తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ :** 168/1 లో కాంపౌండ్ వాల్ కడుతుంటే మా సిబ్బంది వెళ్లి తొలగించారని మిగతా 1633/1/2 1634/1 సత్య టౌన్షిప్ వెంచర్లను పరిశీలించి అక్కడ ప్రభుత్వ భూమి ఉంటే కంచవేసి హెచ్చరిక బోర్డు నాటుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య, అనిల్ కుమార్, ఏరియా కార్యవర్గ సభ్యులు రామరాజు, జయరామరాజు, విజయరావు, పట్టణ నాయకులు ఈశ్వర్, దైవ దినం, వెంకటయ్య, పి,రంతు భాష, గౌస్, బన్నీ, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే మహారాణులు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 8 :** మహిళా దినోత్సవం సందర్భంగా కుకునూరు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు తెలుగింటి ఆడపడుచులందరుకి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మహిళలే మహారాణులు,పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని అన్నారు.తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలకు సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడకం.సుజాత,మాజీ ఎంపీటీసీ పొడుం.పుష్ప, తెలుగు మహిళా కార్యకర్తలు,మరియు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, సీనియర్ నాయకులు రమణ రాజు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ బుకింగ్.. కొత్త రూల్స్!



**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి = 9 :** గ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో మార్పులు వచ్చాయి. ఇకపై ఒక సిలిండర్ డెలివరీ అయ్యాక.. రెండో దాని కోసం 21 రోజులు వేచి చూడాలి.అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల మార్చి 7 నుంచి సిలిండర్ ధర రూ.60 పెరిగింది. మరోవైపు బుకింగ్ చేసిన తర్వాత 24 గంటలలో పువినియోగదారులకు సిలిండర్ డెలివరీ చేయాలని చమురు కంపెనీలు ఏజెన్సీలకు సూచించాయి. ఏడాదికి గరిష్టంగా 15 సిలిండర్ల (12 సబ్సిడీ)పరిమితి కొనసాగుతోంది.

# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**(ప్రజా జ్యోతి అనంతపురము జిల్లా ప్రతినిధి మార్చి 09) :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 463 అర్జీలను స్వీకరించారు. ఇందులోభాగంగా రెవెన్యూ క్లినిక్ ని తనిఖీ చేసి, అర్జీదారులతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. రెవెన్యూ క్లినిక్ లో భాగంగా తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐ లు స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. ?ఈ ప్రక్రియలో ముఖ్యంగా మీసేవ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రాసెస్ చేయడం, ఆర్ఓఆర్ (=ా=) వంటి పాత కేసులను రెవెన్యూ కోర్టు మేనేజ్మెంట్ సిస్టమ్ లో నమోదు చేయడం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా దాదాపు 500 వరకు ఫిర్యాదులు అందుతుండగా, అందులో 350 పైగా రెవెన్యూకి చెందినవి ఉన్నాయని, ఇందులో 80 శాతం కొత్త ఫిర్యాదులే ఉంటున్నాయన్నారు. ప్రతి చిన్న సమస్యకు జిల్లా కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదని ప్రజలకు విన్నవించారు. ప్రజలు వారి మండల కేంద్రంలో లేదా డివిజనల్ కేంద్రంలోని పీజీఆర్ఎస్ కౌంటర్లలో మీ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చున్నారు. ఇలా చేయడం వల్ల మీకు ప్రయాణ శ్రమ తప్పుతుందని, పాత లేదా పదే పదే వచ్చే ఫిర్యాదుల కోసం మాత్రమే మీరు జిల్లా కలెక్టరేట్‌ను సంప్రదించవచ్చున్నారు. మీ సమస్య పరిష్కారం అయిందా లేదా అనేది మీరు ఆన్‌లైన్‌లో పీజీఆర్ఎస్ వెబ్‌సైట్ ద్వారా ఎప్పుడైనా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. అర్జీలను పెండింగ్ ఉంచకుండా గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, ఐసీడీఎస్ పిడి శ్రీదేవి, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మెప్మా పీడీ విశ్వజ్యోతి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలిపిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షు రాలు నైరుతి రెడ్డి


**గుంతకల్లు మార్చి 9 (ప్రజా జ్యోతి):** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి



సంఘం అనంతపురం జిల్లా నాయకుల గుంతకల్లు మున్సిపల్ కార్యాల యం వద్ద 36 గంటల పాటు దీక్షలు చేస్తు న్న వాల్మీకి సంఘం నాయకు లు శిబిరానికి గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి వైస్సార్సీపీ నాయకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో దీక్ష శిభిరం వద్దకు చేరుకొని దీక్షలో కూర్చున్న వాల్మీకి నాయకులకు పూలమాలలు వేసి సంపూర్ణ మద్దతు తెలిపారు. వాల్మీకుల ఎస్టి సాధన పునరు ద్ధరణ కోసం చేస్తున్న న్యాయ మైన పోరాటంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వాల్మీకు లను ఎస్టి జాబితాలో చేర్చా లని నైరుతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గుంతకల్లు పట్టణ,మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు,కో అప్పషన్ సభ్యులు,మాజీ కౌన్సిలర్ లు,అనుబంధ విభాగాల నాయకులు,వార్డ్ ఇంచార్జ్, వైస్సార్సీపీ వాల్మీకి నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# గుత్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం

**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 09) :** అనంతపురం జిల్లా గుత్తి మండలం డిప్యూటీ తహసీల్దారుకు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని నిరసన తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదు నిరుపేదలు అడిగినప్పుడల్లా మీరు అర్జీలు ఇవ్వండి ఆన్లైన్లో ఎక్కిస్తాం అని చెబుతున్నారు తప్పా అమలు చేయలేదు. సూపర్ సిక్స్ లో భాగమైన స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని ఎన్నికల ముందర బాహాటంగా ప్రకటించింది. అమలు చేయాలి కదా పేద ప్రజలు బాడుగ ఇండ్లలో ఉంటూ బాడుగ కట్టలేక ఉన్నారు. ఒక వ్యక్తి ఎన్నిసార్లు అర్జీలు ఇవ్వాలి అధికారులులేమో ఒక సమాధానం చెబుతారు, రాజకీయ నాయకులు కట్టించినట్లు చెబుతున్నారు. మరి దీని పరిష్కార మార్గం ఉందా-లేదా ప్రజలందరూ కూటమి ప్రభుత్వం పనులను గుర్తిస్తున్నారు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి ఇండ్లు కట్టించాలి. బడుగు






బలహీనలకు న్యాయం జరగాలి లేనిపక్షంలో తహసీల్దారు కార్యాలయం ముందర ధర్నాలు చేస్తామని హెచ్చరించడమైనది. ఈ నిరసన కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు, గుత్తి మండల కమిటీ ధనుంజయ, నజీర్, హరి, ప్రసాద్, రామాంజనేయులు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు దస్తగిరమ్మ, సువర్ణ, తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయడమైనది .

# నేడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష వైద్య శిబిరం




**గుంతకల్లు మార్చి 9 (ప్రజా జ్యోతి):** నేడు మంగళవారం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోద రులు గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని మహేంద్ర కళ్యాణ మండపం లో ఉచిత క్యాన్సర్ పరీక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని గుంతకల్లు నియోజకవర్గం లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

# ప్రజా సమస్యలపై ఎస్పీ ప్రత్యక్ష విచారణ

బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' -- 32 అర్జీల స్వీకరణ



**బాపట్ల మార్చి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్,పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. అర్జీలను స్వీకరించిన ఎస్పీ బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర అంశాలపై మొత్తం 32 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రభాకర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఏమ్మేల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి =9 :** బనగానపల్లె నియోజకవర్గంలోబనగానపల్లె పట్టణం రాజు కాలనీ కి చెందిన వెంకట్రామిరెడ్డి గారి తల్లి ,100 వ బూత్ వైఎస్సార్సీపీ పార్టీ కమిటీ కన్వీనర్ సత్యంరెడ్డి గారి మేనత్త రామసుబ్బమ్మ (83 సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆమె మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త దోనపాటి యాగంటి రెడ్డి ,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి,మిట్టపల్లి చిన్నన్న, కొప్పెర్ల శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**(ప్రజా జ్యోతి అనంతపురము జిల్లా ప్రతినిధి మార్చి 09) :** గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గుత్తి ఫోర్ట్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో రెండు రోజుల పాటు గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలని, ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# మాస్ లీడర్ నాగు

రెండవసారి పార్టీ పగ్గాలు అందుకున్న నాగు

పార్టీని కష్టకాలంలో ఆదుకున్న నాగు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 9 :** మండలంలోని తెలుగుదేశం నాయకులు చిన్న చిన్న కారణాలతో విడిపోయినా,పట్టు మొత్తం నాగు వైపే ఉన్నట్టు తెలుస్తుంది.మండల స్థాయి పగ్గాలు నాగుకు కాకుండా మరో వ్యక్తికి ఇవ్వాలని పోటీ తెరపైకి వచ్చినా,కేడర్ మొత్తం నాగు వైపే మొగ్గు చూపింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం లో కేసులను ఎదుర్కొని,కుక్కునూరు మండల కేంద్రంలో నేనున్నానంటూ కార్యకర్తలకు భరోసానిచ్చాడు నాగు.పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు వర్గాల వర్గాలుగా విడిపోయారు. కార్యకర్తలు కూడా ఏం జరిగిద్దో అనే టెన్షన్ కు లోనయ్యారు. గ్రామాల వారీగా ప్రెస్ మీట్ లు పెట్టి నాగుకే మద్దతు పలికారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే క్యాడర్ కావాలి. ఆ క్యాడర్ అసంతృప్తితో ఉంటే పార్టీకి నష్టం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయనే ఆలోచనతో ముందుకెళ్లిన జిల్లా నాయకత్వం రెండవసారి కుక్కునూరు మండల పార్టీ అధ్యక్షుడుగా నాగుకే పార్టీ పగ్గాలు అప్పజెప్పింది.రెండవసారి కూడా నాగు మండల అధ్యక్షుడు కావటంతో ఇటు కార్యకర్తల్లో కూడా ఆనంద మొదలైంది.రెండవసారి పార్టీ పగ్గాలు చేపట్టం నాగుకి ఒక మైలురాయిగా మిగలనుంది.

**శివయ్య ను దూరం పెట్టటం పెద్ద మైనస్ : .** అధికారం తెచ్చుకున్న తెలుగు తమ్ముళ్ళు కొద్ది రోజులు సంబరాల్లో మునిగి తేలారు.చిన్న చిన్న కారణాలతో నాయకులు చిన్న చిన్నగా పక్కకు జరగటం మొదలు పెట్టారు.అధికారం వచ్చిన తరువాత చిన్న మనస్పర్థలుతో శివయ్య పక్కకు జరగడంతో నాగుకు పెద్ద మైనస్ గా మారింది.అప్పటి నుంచి రెండు వర్గాలుగా కార్యక్రమాలు చేయటం ప్రారంభించారు.వెంటనే ఈ విషయాన్ని నాగు సరిదిద్దుకోక పోవడంతో అప్పుడు పోటీకి దారి తీసింది.ఏ మౌతుందిలే అనుకుంటే ఏదో అవుతుందనే టెన్షన్ పెట్టే వరకు తీసుకు వెళ్ళింది.మొదట్లో శివయ్య ను శాంతింపచేస్తే పోటీయో లేకుండా ఉండేదని ప్రజలు నిజాలు చెప్పుకుంటున్నారు.

**పార్టీని కష్టకాలంలో ఆదుకున్నలినాగు :** కుక్కునూరు ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడు నాగు.అందరిలో మాస్ లీడర్ గా గుర్తింపు వుంది.వరదల సమయంలో ట్రాక్టర్లు పెట్టి అనేక మందిని ఆదుకున్న నాయకుడిగా నాగు ఉన్నారు.ఓ విద్యార్థి యూఎస్ వెళ్ళటానికి ఆర్థికంగా సహాయం చేయటం,ఇల్లు లేని పేదలకు ఇళ్ళ కట్టుకోవటం కోసం తనకున్నటువంటి స్థలాన్ని తన భార్య జ్ఞాపకార్థం గా పేదలకు ఇచ్చిన దాతగా నిలిచారు.ఇదే మాస్ లీడర్ కు మంచి సలహాలిచ్చే వారు లేకపోవడంతో నాగు ఏది చేసినా రైట్ రైట్ అనే వారే తప్ప ముందు వెనుక ఆలోచించి సలహాలిచ్చే వారు లేరనేది సమస్యగా మారింది.నాగు స్పీడ్ కు బ్రేకులు వేయటానికి మండలంలో అనేకమంది ఉన్నారనేది నాగు గుర్తించ లేక పోయారని సమాచారం.ఇప్పుడు అందరినీ కలుపుకుని పోవటమే ముందున్న లక్ష్యం.ఇదే కనుక జరిగితే కుక్కునూరులో టీడీపీకు తిరుగులేదు.నాగుకు ఎదురు లేదు.

# గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**(ప్రజా జ్యోతి అనంతపురము జిల్లా ప్రతినిధి మార్చి 09) :** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి (హ్యూ) టీకా వేయడానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హ్యూమన్ పపిలోమా వైరస్ (హ్యూ) వ్యాక్సినేషన్ ను జిల్లాలోని 51 పిహెచ్సిలు, 25 యుపిహెచ్సిలు, 6 పిపి యూనిట్ల పరిధిలో వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 16,449 మంది 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల బాలికలను వ్యాక్సినేషన్ కోసం గుర్తించడం జరగగా, జిల్లాకు 0.5 ఎంఎల్ డోసులు 9 వేలు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ హెచ్.పి.వి టీకా వేసేలా చూడాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు వారి పరిధిలో జరిగే వివో సమావేశాల్లో టీకాపై అవగాహన కల్పించాలని, వ్యాక్సిన్ కు సంబంధించి పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించేలా చూడాలని, ఈ విషయమై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. హెచ్.పి.వి టీకా ఒక డోస్ 3,987 రూపాయలు కాగా, దానిని ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రతి ఏడాది 1,20,000 మందికి హెచ్.పి.వి వస్తోందని, ఇందులో 70 వేల నుంచి 80 వేల మంది చనిపోతున్నారన్నారు. సర్వైకల్ క్యాన్సర్ కు ఒక లక్ష పాపులేషన్ లో 42.82 శాతం మరణాలు జరుగుతున్నాయన్నారు. 14 ఏళ్ల పైబడి 15 ఏళ్లలోపు ఉన్న ప్రతి ఒక్క బాలికలు ఈ టీకా వేసుకొనేలా చూడాలన్నారు. వచ్చే బుధవారం 11వ తేదీన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదలవుతుందని, 3 నెలలపాటు ఈ కార్యక్రమంలో జరుగుతుందని, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, పద్మావతి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఐఓ శశిభూషణ్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.






# RDT ని రక్షించుకుందాం - అనంత ను కాపాడుకుందాం

ఉరవకొండలో విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ధర్నా

. FCRA ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరణ చేయాలి

ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయా కర్త, వై విశ్వేశ్వర్ రెడ్డి ,,,






**మార్చి 9 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-.** సేవ్ RDT సేవ్ అనంత . బివై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ మద్దతు తెలిపిన ప్రతిపక్ష పార్టీలు . పేదల సేవే =ఖు లక్ష్యం బడుగు బలహీన వర్గాలు గిరిజనుల అభివృద్ధి కి తోర్పాటు వేల సంఖ్యలో ఉచిత ఇళ్లు, ఉన్నతమైన వైద్యం. మాటలు చెప్పే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అంటారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా పేదల సేవే పరమార్థంగా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్‌డీటీ) పని చేస్తోంది. చిన్న పని చేసి పెద్ద గౌరవాలను కోరుకునే సంస్థలు, వ్యక్తులు కొందరు, ప్రభుత్వ నిధులను కాజేయడానికే ఏర్పడిన సంస్థలు మరి కొన్ని ఉన్నాయి. కానీ ఆర్‌డీటీ సంస్థ అందుకు భిన్నంగా పేదల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తోంది. ఇతో ధికంగా నిధులు వెచ్చిస్తూ వారి జీవనశైలిని మార్చే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో ప్రధానంగా ఆధునిక సమాజానికి దూరంగా ఆర్థి కంగా అత్యంత వెనుకబడిన అటవీ ప్రాంతం లో నివశించే ఆదివాసీలయిన చెంచు గిరిజనులకు అండదండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా వారి జీవనోపాధి పెంపొందించే మార్గాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను ఎప్పటికప్పు డు తెలియజేస్తూ వారి లో చైతన్యం నింపుతు న్నారు. ప్రతి గ్రామంలో చెంచులకు అనాధిగా ఆనవాయితీగా వస్తున్న దురలవాట్లు సారా తాగడం, సెలిమలు, కాలువల్లో నీటిని తాగడం వంటి విషయాల్లో అవగాహన సదస్సుల ద్వారా చైతన్యవంతులను చే స్తున్నారు. వారు నివసించే స్థలాలకు రెవెన్యూ అధికారులతో నివేశన పట్టాలను మంజూరు చేయించి, పూర్తి ఖర్చులతో పక్కా గృహాలను నిర్మించి అప్పగిస్తున్నారు. గిరిజన మహిళలతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మేకలు, గొర్రెలు, పాడి గేదెలు, రాయితీపై రుణాలు అందజేసి జీవనోపాదులు పెంపొదిస్తున్నారు. అంతేగాక విస్తరాకుల తయారీ, కుట్టు మిషన్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఉచితంగా మిషన్లను అంద జేస్తున్నారు.మూలనిధులను అందజేస్తూ తో డ్పాటు నందిస్తున్నారు. వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు ఎద్దులు, విత్తనాలు, ఎరు వులు ఇస్తున్నారు. ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణులు, బాలింతలకు, క్షయ రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. బాగా చదివే పేద విద్యార్థులకు పూర్తిగా సొంత ఖర్చు తో ఉన్నత విద్యను అందిస్తున్నారు.స్పెయిన్ దేశం నుంచి 1969లో భారతదేశం సంస్కృతి సంప్రదాయాలను చూడాలని వచ్చిన ఫాదర్ పెర్రర్ పేదలను చూసి చలించారు. సమాజ సేవే లక్ష్యంగా పని చేయడం ఆరంభించారు. అ నంతరపురం జిల్లాలో ఆర్‌డీటీ సంస్థను ఏ ర్పాటు చేసి పేదలకు తోడ్పాటు నందించారని, అనంతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ కూడా సేవలను పలు జిల్లాలకు విస్తరింప చేసినట్లు . మున్ముందు మెరుగైన ఉన్నత వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటి వైద్యశాల నిర్మించనున్నట్లు వివరించారు. ఇన్ని సేవలందిస్తున్న ఆర్డిటిని ఎఫ్ సి ఆర్ ఏ రెవల్ అవ్వకుండా ఆపడం చాలా దుర్మార్గమని ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి గారు మరియు సిపిఐ సిపిఎం బీఎస్పీ ఇలా ప్రతిపక్ష పార్టీలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ,ప్రతిపక్ష పార్టీలు,. హాజరై విజయవంతం చేశారు

# ఎక్కడమ్మా నీవు లేనిది ఏమిటి నువ్వు చేయలేనిది

**బనగానపల్లె(ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 9 :** మహిళా దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళల అభ్యున్నతి కోసం మహిళ సంక్షేమం కోసం మహిళల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని మహిళలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం అండగా ఉంటుందని వాళ్లు చేసే పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని మహిళా నాయకులకు ధైర్యం ఇచ్చి వారిని అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ నంద్యాల జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి బాలకృష్ణ ఎర్రి స్వామిఏఐటీయూసీ నాయకులు కుల్లాయి స్వామి హోటల్ రాముడు మహిళా సమైక్య బనగానపల్లె మండల కార్యదర్శి స్వరూప మరి యమ్మ లక్ష్మి కుల్లాయమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు



# నందవరం జ్యోతి వేడుకలకు వైద్య భద్రత..!!

..భారీ భక్తుల రద్దీ నేపథ్యంలో ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటు..!!

**బనగానపల్లె( పతినిది )మార్చి = 9 ప్రజా జ్యోతి :** బనగానపల్లె నియోజకవర్గంలోని నంధవరం గ్రామంలోలి..ఉగాది సందర్భంగా నందవరం క్షేత్రంలో నిర్వహించనున్న జ్యోతి వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వైద్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ఈ మేరకు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం ..ఈ ఏడాది మార్చి 19 నుంచి 25 వరకు జ్యోతి వేడుకలు జరగనున్నాయి.ముఖ్యంగా 21,22 తేదీల్లో కీలక కార్యక్రమాలు ఉండటంతో ఈ రెండు రోజులలో సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు భక్తులు నందవరం చేరుకునే అవకాశముందని అంచనా వేస్తున్నారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఈ వేడుకలను రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో భక్తుల భద్రత,ఆరోగ్య పరిరక్షణకు కూడా అధికారులు చర్యలు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో నందవరం ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సీనియర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలిసింది.భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్య సహాయం అందించేందుకు ప్రత్యేక ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చింది.ఇటీవల మహానంది క్షేత్రంలో జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడా డాక్టర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి,భక్తులకు వైద్య సేవలు అందించిన విషయం తెలిసిందే.అదే విధంగా నందవరం ఉగాది జ్యోతి వేడుకల్లో కూడా భక్తులకు వైద్య సహాయం అందించాలని కోరారు.దీనిపై స్పందించిన డాక్టర్ హరినాథ్ రెడ్డి,ఎమర్జెన్సీ అంబులెన్స్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఖరీదైన మందులను కూడా ఉచితంగా అందించడానికి తాము సిద్ధమని తెలియజేసినట్లు సమాచారం.అదేవిధంగా నంద్యాల పట్టణంలోని నంద్యాల క్రిటికల్ కేర్,ఇండస్,సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆసుపత్రులకు చెందిన ఎమర్జెన్సీ వైద్యులు కూడా అవసరమైతే వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది...భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎమర్జెన్సీ అంబులెన్స్‌తో పాటు ప్రాథమిక చికిత్స కేంద్రం,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి..!!



# బాల్యంలో పసుపుతాడు.... బ్రతుకంతా ఉరితాడు

బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

ఎం.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**హోళగుంద, మార్చ్ 9, ప్రజా జ్యోతి న్యూస్–** నేడు గ్రామాల్లో అవగాహనలేమితో జరుగుతున్న బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో విజయ లలిత, ఎంఈఓ సుధారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ షిభారాణి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగాహొళగుంద మండలంలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలుగా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత మాట్లాడుతు ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం అనందంగా ఉందని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ సమాజంలో సమానత్వం సాధించలేక పోతున్నామని,దీనికి ప్రధాన లింగ అసమానతలే కారణమని తెలిపారు.ముఖ్యశీగా మహిళలు విద్యా,రాజకీయ రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం మన ఇళ్లల్లో ఆడ,మగ పిల్లలందరికి అన్నీ రకాల ఇంటి పనులు తెలియాల్సి ఉందని,సమానత్వంపై అవగాహన ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలని అన్నారు.ఎం వి ఫౌండేషన్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళ దినోత్సవంలో అత్యధిక మహిళలు పాల్గొవడం ఒక ఉదాహరణగా చెప్పవచ్చుని అన్నారు. ఎం ఈ ఓ సుధారాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు చిన్నతనంలో బాల్య వివాహాలు చేయడం నేరమని, అతిక్రమించిన వారిపై గ్రామ పంచాయతీ చర్యలు తీసుకుంటుశీది తెలిపారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ షిభరాణి మాట్లాడుతు మహిళల రక్షణ కోసం వరకట్నం నిషేధం చట్టం,గృహహింస చట్టం,బాల్య వివాహాలు నిర్మూలన చట్టం, పని ప్రదేశంలో హింస వ్యతిరేకచట్టం,పోక్సో చట్టం వంటి అనేక చట్టాలు ఉన్నాయనీ మహిళలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.మహిళలకు ఎలాంటి న్యాయ సలహాలు కావాలన్న అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం మండల స్థాయిలో వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగినులకు ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.అదేవిధంగా ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో,ఎంఈఓ, జడ్పిటిసి, ఎంపీపీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు బిజెపి మండల అధ్యక్షురాలు తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ సేవా నాయక్,క్లస్టర్ ఆర్గనైజేషన్ మల్లేశ్వరి,ఐకెపి సిబ్బంది రాధమ్మ, మహిళా సంఘాలు,మౌలా సాబ్,విజయ్, శేకన్న, భారతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ చొరవతో బాపట్లలో మహిళా దినోత్సవానికి కొత్త వెలుగు

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా మార్గదర్శకత్వంలో జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహణ

**బాపట్ల మార్చి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈసారి విశేషంగా నిర్వహించబడి ఘన విజయంగా నిలిచాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా మార్గదర్శకత్వంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చేపట్టిన కార్యక్రమాలు మహిళల్లో విస్తృత అవగాహన కల్పించడమే కాకుండా మహిళా సాధికారతకు కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు అధికారులు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోనూ మహిళల కోసం ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభా ప్రదర్శనలు నిర్వహించడంతో మహిళా దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో సాగాయి. మహిళల హక్కులు, చటపరమైన రక్షణలు, ఆరోగ్య పరిరక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు, నిపుణులు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా ప్రత్యేకంగా పర్యవేక్షించి అన్ని శాఖలు సమన్వయంతో మహిళలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ముందుగానే ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేయడంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినట్లు వెల్లడించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల సాధికారతతోనే సమాజం ముందుకు సాగుతుందని జిల్లా అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించే విధంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు మహిళలు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ఈసారి మహిళా దినోత్సవాన్ని ఇంత విస్తృతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జరిగిన కార్యక్రమాలు మహిళల్లో అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని వారు అభిప్రాయప డ్డారు.మొత్తం మీద జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో మహిళా దినోత్సవాన్ని మరింత ప్రాముఖ్యతతో జరిపినట్లు పలువురు అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారత దిశగా జిల్లా ముందుకు సాగుతోందని అధి



# ఆరోగ్యకరమైన జీవనం కోసం అవగాహన కార్యక్రమం






మానవహారం ఏర్పాటు

**కనిగిరి మార్చి 9 ప్రజాజ్యోతి :** కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ మహోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష అభియాన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన జీవనం కోసం ఆరోగ్యకరమైన స్థిరమైన జీవనశైలిని పెంపొందించుకో వాల్సిన అవసరం ఉందని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం చేయడం, వ్యక్తిగత పరి శుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవడం వంటి విషయాలపై వివరిస్తూ మానవహారం నిర్వహించడం జరిగింది.మంచి ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత మరియు వ్యాయామం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలి పారు.గ్రామ ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకట రెడ్డి,పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్ విజయ రాణి,మహిళా పోలీస్,ఆశా కార్యకర్తలు ఉపాధ్యా యులు, గ్రామస్తులు,పొదుపు సంఘం మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమోతువారిపాలెంలో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ భూమిపూజ

గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు -- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పన లక్ష్యం



**బాపట్ల మార్చి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని ఎస్.టి కాలనీలో నిర్మించనున్న సి.సి రోడ్డుకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.నల్లమోతువారిపాలెం ఎస్.టి కాలనీలో సి.సి రోడ్డును నిర్మించడం ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త బొంతు శివసాంబిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి చిన్న, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ సి.సి రోడ్డుతో కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని వారు తెలిపారు.

# జగనన్న కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డి ఈ ఉమాకాంత్ కు వినతి పత్రం అందజేసిన - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి మార్చి 9 ప్రజాజ్యోతి :** కనిగిరి కి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో జగనన్న కాలనీ కలదు. గతంలో జగనన్న కాలనీకి లక్షల రూపాయలు పెట్టి ట్రాన్స్ఫర్లు మరియు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సదరు కాలనీకి సరిపడ్డ విద్యుత్తును ఇవ్వడం జరిగింది.జగనన్న కాలనీకి ఉత్తర భాగంలో కొంత దూరంలో సుమారు 50 కుటుంబాలు షెడ్యూల్ తెగల యానాది కుటుంబీకులు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. కొండ ప్రాంతంలో విద్యుత్తు మరియు వీధి దీపాలు లేక చాలా ఇబ్బంది పడుతూ జీవిస్తున్నారు. ఆ ప్రాంత వాసులకు విద్యుత్ సరఫరా చాలా అత్యవసరమైనది ఆ ప్రాంతానికి విద్యుత్తు సరఫరా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డి ఈ ఉమాకాంత్ కు వినతి పత్రం ద్వారా కోరగా ఆయన సానుకూలంగాను స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించెందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు స్ఫూర్తితో పనిచేయాలి

-- జిల్లా కలెక్టర్



**బాపట్ల మార్చి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా, పార దర్శకంగా అందించేందుకు అధికారులు స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. సోమవారం చీరాల పట్టణంలోని ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డీఆర్ఓ గంగధర్ గౌడ్, ఏడి శేషగిరిరావు, ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడులతో కలిసి చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో రెవెన్యూ సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత సేవలు ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లకు సూచించారు.భూ వివాదాలు, పట్టాదారు పాసుబుక్స్, భూమి సర్వేలు, మ్యూటేషన్, వారసత్వ నమోదు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న భూ సంబంధిత పథకాలు ప్రజలకు సులభంగా అందేలా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు సత్ర నిర్మాణం పూర్తి చేయడంలో నిర్లక్ష్యం బాధాకరం

– కోన రఘుపతి



**బాపట్ల మార్చి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కీర్తిశేషులు శ్రీ పేరం గరుడాచలం నాయుడు దాతృత్వంతో నిర్మాణం ప్రారంభమైన తూర్పు సత్రంలోని నూతన అపరకర్మల భవన సముదాయం పనులు ఇంకా పూర్తి కాకపోవడం బాధాకరమని మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి అన్నారు. అన్ని అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించినప్పటికీ నిర్మాణం నిలిచిపోయినట్టుగా కనిపించడం ఆందోళనకరమని పేర్కొన్నారు.పార్టీలు, రాజకీయాలు మారినా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర ప్రక్రియగా పనిచేయాలని ఆయన తెలిపారు. కేపీఆర్ సర్కిల్ పేరును మార్చే ప్రయత్నాల కంటే, పేరం గరుడాచలం నాయుడు పేరుతో నిర్మిస్తున్న భవనాన్ని పూర్తి చేయడంపై శ్రద్ధ చూపితే మంచిదని సూచించారు.తూర్పు సత్ర అభివృద్ధికి గతంలో మేధావులు, తటస్థులు, ఔత్సాహికులతో కమిటీ ఏర్పాటు చేసి దాతలను కూడా ముందుకు తీసుకువచ్చినట్లు గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం అందరితో చర్చించి, పనులను వేగవంతం చేసి ప్రజలకు ఉపయోగపడేలా భవనాన్ని పూర్తి చేయాలని కోరారు. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# జాబ్ క్యాలెండర్ మరియు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయంలో ఏ ఓ కి డివైఎఫ్ఐ వినతి

వయోపరి మితి 47 సంవత్సరాలు సడలింపు కల్పించాలి



**గుంతకల్లు మార్చి 9 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యో గ భృతిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య గుంతకల్లు పట్టణ కమిటీ (డివైఎఫ్ఐ) ఆధ్వర్యం లో సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏవో. వై. భూషణం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు వివిధ విభాగాల్లో 1.83 లక్షల నుండి 2.30 లక్షల వరకు ఉన్న ప్రభు త్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, అదేవిధంగా ఎన్నిక ల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇంత వరకు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల కాలేదు. తక్షణ మే నిరుద్యోగ భృతి మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని మరియు వయోపరి మితి 47 సంవత్సరాలు సడ లింపు కల్పించాలన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను లైబ్రరీ,పోస్టు లను మరియు యూనివర్సిటీ లోని అధ్యాపకులు, అసోసి యేట్ ప్రొఫెసర్లు ,ప్రొఫెసర్ పోస్టులను మరియు గ్రంధాల య పోస్టుల వెంటనే భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రంగా,అనిల్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ విజేతలకు బహుమతులు



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 9 :** ఎస్ఎఫ్ఐ ఫిబ్రవరి నెల లో నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్ష లో ఆళ్లగడ్డ మండల స్థాయి లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు ఈరోజు బహుమతులు అందజే య డం జరిగింది. ప్రథమ బహుమతి ఎస్ ఎం డి ఫయాజ్ ప్రజ్ఞ స్కూల్ ద్వితీయ బహుమతి ఎస్.కె సోనీ,( శ్రీ రాఘవేంద్ర స్కూల్) బి భార్గవ్ నరసింహ,(శ్రీ చైతన్య స్కూల్) తృతీయ బహుమతి డి చైతన్య కుమార్ ( ఎద్దుల పాపమ్మ స్కూల్) గెలుచుకున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ మరియు కమిటీ మెంబర్స్ ప్రజ్ఞ, శ్రీ రాఘవేంద్ర, శ్రీ చైతన్య ,ఎద్దుల పాపమ్మ స్కూల్స్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు విద్యార్థులతో మాట్లాడుతూ మేము చదువుకునేటప్పుడు ఏడో తరగతికి కూడా పబ్లిక్ పరీక్ష ఉండేదని ఇప్పుడు అది పోయి కేవలం పదో తరగతి మాత్రమే జరుగుతుందని అన్నారు అప్పట్లో బాగా కష్టపడి చదువుకునే వాళ్లమని కానీ ఇప్పుడు విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు, సోషల్ మీడియాకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఇవన్నీ పక్కనపెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని బాగా చదువుకుంటేనే ఈ సమాజంలో నీకంటూ ఒక స్థాయి ఉంటుందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ఇలానే పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యార్థుల్లో భయం పోగొట్టడం కోసం ఈ టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందని చదివే చదువులో రాసే పరీక్షలు మెలకువలు తెలుస్తాయని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ సంతోష్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురు అధికారులు డ్యూటీ లో ఉన్నట్టా.. లేనట్టా?

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 9 :** మండలంలోని ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు నుంచి రాత్రుళ్ళు టిప్పర్లు,లారీల ద్వారా జోరుగా అక్రమ ఇసుక రవాణా దందా కొనసాగు తోంది.ప్రతీ రోజు ఐదారు లారీలు,టిప్పర్లతో తెలంగాణ రాష్ట్రానికి ఇసుక అక్రమంగా తరలిస్తూ,నిత్యం లక్షలాది రూపాయలను అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.ఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల అండదండలు ఉండడంతో ఇసుక అక్రమ రవాణా దందా రోజు రోజుకు పెరిగిపోతున్నట్టు సమాచారం.ఈ దందాను అరికట్టటానికి విజిలెన్స్ తనిఖీలు అనంతరం ఓ ముగ్గురు అధికారులను కుక్కునూరు మండలానికి నియమించారు. నిబంధనల ప్రకారం జరిగేటట్టు చూడటం,అక్రమ రవాణా లను అరికట్టడం,తెలంగాణకు తరలిపోకుండా చూడటం ఈ ముగ్గురు అధికారుల యొక్క డ్యూటీ.మరి ఈ ముగ్గురు అధికారులు కుక్కునూరులో ఉన్నట్టా లేనట్టా?ఈ ముగ్గురు అధికారుల కోసం కుక్కునూరు స్టేషన్ లో ప్రత్యేకంగా వసతులు ఏర్పాటు చేస్తామన్నట్టు సమాచారం.గత మూడు రోజుల నుంచి జరుగుతున్న అక్రమ రవాణా పై ఓ ఉన్నతాధికారి ఈ ముగ్గురు అధికారులకు ఫోన్ చేసి వెంటనే ర్యాంపు విజిట్ చేసి నివేదిక అందించాలని కోరినట్టు సమాచారం.అదే విధంగా కుక్కునూరు మండలానికి చెందిన ఓ రెవెన్యూ అధికారికి కూడా ఫోన్ చేసి అక్రమం జరగకుండా చూడాలని చెప్పి నట్టు సమాచారం.ఎక్కడో ఉన్న అధికారి చెపితే మేము కదులు తామా ఏంటి.ఏమీ తెలియ నట్టు ఉండటమే మా పని అన్నట్టు ఉంది ఇక్కడ వ్యవ హారం.ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు గ్రామాల్లో ఉండ టంతో కొందరు అక్రమార్కులు చీకటి పడితే చాలు ర్యాంపు లోకి లారీలు దించటం మిషన్ తో లోడ్ చేయించుకొని వెంటనే తరలి వెళ్ళటం. అధి కారులు మాత్రం చూసి చూడ నట్టుగా వ్యవహరి స్తున్నా రని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమతులు పేరు చెప్పుకుంటూ, పబ్బం గడుపుకుంటూ,అడుగులకు మడుగులు ఒత్తుతూ చోద్యం చూస్తున్న కొందరు అధికారుల తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అన్ని పూర్తి అనుమతులు ఉంటే పగలు రవాణా ఎందుకు జరగడంలేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ ర్యాంపుకు ఎటువంటి అనుమతులు లేవు కాబట్టే అక్రమంగా రాత్రిపూట రవాణా సాగిస్తున్నారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




# విద్యార్థుల సమస్యలు, గాలికి వదిలివేసిన బనగానపల్లె బిసి బాలుర వసతి గృహ సంక్షేమ

**బనగానపల్లె. (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 9 :** బిసి బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి ఎబొూ సురేష్ ని సస్పెండ్ చేయాలని,మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని కూడా సస్పెండ్ చేయాలనికోరుతూ నంద్యాల జిల్లా డిఆర్ఓ రాము నాయక్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలుఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజ,నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ బనగానపల్లె బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో సమస్యలు అనేకం వున్నాయని,వార్డెన్ సురేష్ వారానికి రెండు సార్లు మాత్రమే హాస్టల్ కి వస్తారని,హాస్టల్ కి వచ్చిన రెండు రోజులు కూడా విద్యార్థులు సమస్యలు చెబితే పట్టించుకోరని,కేవలం ఆఫీస్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని,ముఖ్యంగా గత 3 నెలల నుంచి హాస్టల్లో త్రాగడానికి మరియు కాలకృత్యాలు, బట్టలు ఉతకడానికి మరియు స్నానం చేయడానికి, సరిపడ నీరు లేకపోవడం తో పక్కనే వున్నా ా=దీజ కాలువ లోకి వెళ్లి తమ అవసరాలు తీర్చుకుంటున్నారు అని, అక్కడ ప్రమాదవాష్యాతూ ఏదైనా జరగరాని సంఘటన జరిగితే భాద్యతలు ఎవరు వహిస్తారని,హాస్టల్ నందు నీళ్ల పూర్తి స్థాయిలో లేకపోవడంతో 50 మందికి పైగా విద్యార్థులు తమ స్వంత ఊర్ల నుంచి ప్రయాణం చేస్తు మోడల్ స్కూల్ కి వస్తున్నారని, హాస్టల్లో లేని వి ద్యార్థులు స్కూల్ కి హాజరై న ప్పుడు హాస్టల్ వాచమెన్ వి ద్యార్థులకు ఫీ=ా తీసి విద్యా ర్థుల సొమ్ము వార్డెన్ సురేష్ కాజేస్తున్నారని,భోజనం మెనూ ప్రకారం వడ్డించడం లేదని, నాణ్యత లేని భోజనం వదిస్తు న్నారని దీని వల్ల విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతు న్నారనీ,క్లాస్ రూములు, విద్యా ర్థుల పడుకునే రూములు, తక్కువగా ఉండడం, విద్యా ర్థుల ఎక్కువ సంఖ్యలో ఉండ డం తో సరిపడ వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతు న్నారని వారు అన్నారు విపరీత మైన దోమలు, ఈగలు, క్రిమికిటకాలు సరైన పరిశుభ్రత లేకపోవడంతో జ్వరాలు, అనారోగ్యలు సంభవిస్తే సరైన వైద్యం కూడా అక్కడ లేదని విద్యార్థుల తెలియజేసారు.గత కొన్ని రోజుల కిందట వార్డెన్ గారికి విద్యార్థులు హాస్టల్ లోకి పాములు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే వార్డెన్ సురేష్ పాములు నివసించే ప్రదేశంలో మనం వున్నం కాబట్టి పాములు వస్తూనే ఉంటాయనీ ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,అక్కడ సిబ్బంది వంట రూములో నుండి కూరగాయలు, కిరాణా వస్తువులు, పాల ప్యాకెట్లు విటన్నిటి విద్యార్థుల కు సరైన విధంగా అందజేయకుండా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నరని కాబట్టి ఈ సమస్యలకు కారణమైన వార్డెన్ ను విధులు నుండి తొలగించాలని వారు ఞ=ా గారికి ఫిర్యాదు చేశారు



# సామాజిక సేవ ఎస్,ఈ ఐ,ఎల్, ఎనర్జీ లక్ష్యం, సీఈవో,జన్మే జయ మహా పాత్ర

## బాలికలకు 576 సైకిళ్ళు పంపిణీ

**ముత్తుకూరు, మార్చి9 (ప్రజా జ్యోతి ) :** ముత్తుకూరు మండల పరిధిలోని ఎస్ఈ ఐ ఎల్ ఎనర్జీ లిమిటెడ్ సామా జిక సేవ కార్యక్రమాల ద్వారా సేవలందించడం తన లక్ష్యమని ప్రాజెక్ట్ సీఈవో,జన్మే జయ మహా పాత్ర అన్నారు, సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ బాలికలకు 576 సైకిళ్లను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటింది, సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై కార్యక్రమానికి విచ్చేసి సైకిళ్లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఎమ్మెల్యే తో పాటు ప్రాజెక్ట్ సీఈఓ జన్మే జయ మహా పాత్ర ఉన్నారు, సైకిల్ పంపిణీ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు ఎస్,ఈ,ఎల్,ఎనర్జీ సామాజిక సేవలను ఆయన కొనియా డారు, దూర ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించేందుకు సకాలంలో పాఠశాలకు చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొం టున్న బాలికలకుఎస్ వి ఐ ఎల్ ఎనర్జీ తన దాతృత్వాన్ని చాటుతూ సైకిళ్లు పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయ మని ఎమ్మెల్యే కొనియాడారు, అనంతరం ప్రాజెక్టు సీఈవో జన్మే జయ మహా పాత్ర మాట్లాడుతూ ఆర్థికంగా, వెనుకబ డిన,విద్యార్థులకు, సకాలంలో పాఠశాలకు చేరుకోవడమే లక్ష్యంగా సిఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు, మన దేశ భవిష్యత్తు తరాన్ని శక్తివంతం చేసే దిశగా ఇది ఒక చిన్న ప్రయత్నంలో భాగంగా విద్య అనేది అవకాశాల తలుపులు తెరిచే కీలక సాధనమని నమ్ముతున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, సమాజ అభివృద్ధి కోసం మా వంతు సహాయ సహకారం అందించ డంలో తామెల్లప్పుడు కట్టుబడి ఉన్నామని అవసరమైన వారికి సానుకూల మార్పు తీసుకురావడంలో సహకరిస్తున్న ప్రాజెక్ట్ భాగస్వాములు , వాటాదారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, పై సైకిల్ పంపిణీ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు పాఠశాలకు వెళ్లేందుకు సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా ప్రయాణించే విధంగా ఎస్ ఈ ఎల్ ఎనర్జీ లక్ష్యంగా ఈ సైకిలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు,భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుల్లో ఐ పి పి ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్,సామాజిక బాధ్యత గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు, సైకిళ్ల పంపిణీ పట్ల బాలికలు ఆనందం వ్యక్తం చేయడంతోపాటు కృతజ్ఞతలు తెలిపారు.



# వేలేరుపాడు రహదారులు నరకానికి నకళ్ళు

:సీపీఐ మండల కార్యదర్శి రాము

**వేలేరుపాడు :09 మార్చి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** వేలేరుపాడు మండలంలో రహదారుల నిర్మాణంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల దుస్థితిని పట్టించుకోవాలన్నారు, సీపీఐ పార్టీ మండల కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా మండల కార్యదర్శి బాడిశ, రాము మాట్లాడుతూ ఈ రహదారులు నరకానికి నకళ్ళుగా మారాయన్నారు, రహదారులు కాంట్రాక్ట్ తీసుకున్న గుత్తే దారులకు కాసుల వర్షం కురుస్తుంది కానీ సామాన్యులకు నరక ప్రాయంగా మారిందని ఎద్దేవా చేశారు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్ల పరిస్థితి బాలేదన్నారు, కుక్కునూరు మండల కేంద్రం నుండి వేలేరుపాడు మండలం వసంతవాడ గ్రామం వరకు ప్యాచ్ వర్క్ చేశారు కానీ కేవలం ఒకే ఒక్క ట్రాక్టర్ చిప్స్ తో కంప్లీట్ చేశారని ఇందులో రోడ్ కాంట్రాక్టర్ లు మాత్రం లక్షల రూపాయలు మిగుల్చుకున్నారని ఆరోపించారు,అలాగే కొత్తూరు నుండి రెడ్డిగూడెం వరకు అక్కడక్కడ డస్ట్ మిక్స్ పోసి నీళ్లు తడపటమే లేదని దీని వలన నిత్యం ప్రయాణించే ప్రయాణీకులకు తీవ్ర మైన





దుమ్ముతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు,అలాగే రెడ్డిగూడెం నుండి కొయిదా వరకు పోసేటువంటి రోడ్డు డస్ట్ మిక్స్ పోసి అక్కడక్కడ పోసి నీళ్లు తడపడం మానేశారన్నారు, వీటి మీద పర్యవేక్షణ అనేది లేదని గుత్తేదారులు వాళ్ళ ఇష్టం వచ్చినట్టు ప్యాచ్ వర్క్ లుచేస్తున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణంలో లోపాలని సరిచేసి ప్యాచ్ వర్క్ పూర్తి స్థాయిలో నిర్మించాలని అలాగే కొత్తూరు నుండి వేలేరుపాడు వరకు పూర్తిగా రోడ్డు దెబ్బతిన్నదని మొత్తం తొలగించి కొత్త రోడ్డు నిర్మిస్తే ప్రజలకి ఉపయోగకరంగా ఉంటుందని కానీ ఉపయోగం లేని చోట రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని, ఉపయోగము ఉన్నచోట రహదారి నిర్మాణం చేయట్లేదు ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి రోడ్ల నిర్మాణంలో లోపాలను నిర్మూలించాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సన్నెపల్లి సాయిబాబు, కార్యవర్గ సభ్యులు బంధం అర్జున్,బంధం నాగేశ్వరావు కరటం వెంకటేశ్వర్లు, కురిమెళ్ళ వెంకటేశ్వరరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# జాబ్ క్యాలెండర్ మరియు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయంలో ఏ ఓ కి డివైఎఫ్ఐ వినతి

వయోపరి మితి 47 సంవత్సరాలు సడలింపు కల్పించాలి



**గుంతకల్లు మార్చి 9 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యో గ భృతిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య గుంతకల్లు పట్టణ కమిటీ (డివైఎఫ్ఐ) ఆధ్వర్యం లో సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏవో. వై. భూషణం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు వివిధ విభాగాల్లో 1.83 లక్షల నుండి 2.30 లక్షల వరకు ఉన్న ప్రభు త్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, అదేవిధంగా ఎన్నిక ల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇంత వరకు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల కాలేదు. తక్షణమే నిరుద్యోగ భృతి మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని మరియు వయోపరి మితి 47 సంవత్సరాలు సడ లింపు కల్పించాలన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను లైబ్రరీ,పోస్టు లను మరియు యూనివర్సిటీ లోని అధ్యాపకులు, అసోసి యేట్ ప్రొఫెసర్లు ,ప్రొఫెసర్ పోస్టులను మరియు గ్రంధాల య పోస్టుల వెంటనే భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రంగా,అనిల్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిపాం.

12కోట్ల వ్యయంతో చేపట్టే బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మంత్రి నిమ్మల.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 9.:** పాలకొల్లు నియోజకవర్గం లో గత 20 నెలల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చెయ్యటం జరిగిందని, మరిన్ని అభివృద్ధి పనులు, చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు, పోడూరు మండలాల లోని పలు గ్రామాలను పాలకొల్లు పట్నానికి అనుసంధానం చేసే విధంగా నిడదవోలు – నరసాపురం ప్రధాన కాలువపై పాలకొల్లు లారీ స్టాండ్ వద్ద 12కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు లైన్ల వంతెనకు సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ పాలకొల్లు పట్టణానికి ఒక రింగు రోడ్డు మాదిరిగా భవిష్యత్తులో నిర్మాణం చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. ఆ రింగ్ రోడ్డు ఆలోచన తోనే ఇప్పుడు వడ్లవారిపాలెం రోడ్ నుండి పాలకొల్లు పట్నం చివర కలిసేలా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందన్నారు. బ్రిడ్జి దగ్గర నుండి పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ రోడ్డుకు అక్కడ నుండి నుండి ప్రభుత్వడిగ్రీ కాలేజీ వద్దకు అక్కడ నుండి చిత్రాలయ చెరువు దగ్గర నుంచి అయ్యప్ప స్వామి గుడి దగ్గరకు అక్కడ నుండి పాలకొల్లు హైవేకు అనుసంధానించి ఒక రౌండ్ మాదిరిగా పాలకొల్లు చుట్టూ కూడా భవిష్యత్తులో రోడ్డుని ఏర్పాటు చేసుకున్నట్లయితే పాలకొల్లు టౌన్ లో మనకి టాపిక్ ఇబ్బందులు తొలగుతాయన్నారు. వ్యాపారస్థులకు కూడా ఇబ్బంది తొలగుతుందన్నారు. ఈ విధంగా రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తే రింగ్ రోడ్ వెంబడి ఉండే ఏరియా అంతా అభివృద్ధి అవుతుం దన్నారు. ఇక్కడకు వచ్చే వ్యాపార సంస్థలకు సౌకర్యంగా ఉంటుందని ఇవన్నీ ఒక ఆలోచన చేసి ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటి చేయాలనేటువంటి ఆలోచనలో భాగంగానే ఈరోజు ఇక్కడ ఈ బ్రిడ్జికి 12 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తెలియజేసుకుంటూ భవిష్యత్తులో చేపట్టే మాస్టర్ ప్లాన్ లో ఆ రింగ్ రోడ్ ని మేము పొందుపరచడం జరిగిందన్నారు. పాల కొల్లు నియోజకవర్గంలో ప్రజలందరూ మంచి మెజా రిటీతో తనను గెలిపించారని కచ్చితంగా మీ రుణం తీర్చుకునేటువంటి విధంగానే పనిచేయాలని ఆలోచనతోనే ఉదయం లేచిన దగ్గిర నుంచి రాత్రి పడుకునేవరకు నిరంతరం నా నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఆయనకు అత్యంత ఇష్టమైనటువంటి ఇరిగేషన్ శాఖకు మంత్రిగా చేశి సి ఇచ్చిన అవకాశాన్ని ఆయన మెచ్చుకునే విధముగా పని చేస్తున్నానన్నారు.అవకాశం ఉన్నంతవరకు నియోజకవర్గానికి ఇరిగేషన్ నుంచి నిధులు ఎక్కువ పొందే విధంగా చూస్తున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకు చూసినట్లయితే ఈ 20 నెలల కాలంలోనే మన నియోజకవర్గంలో మా ఒక్క ఇరిగేషన్ శాఖ నుండి 287 పనులకు 193 కోట్ల రూపాయలు పాలకొల్లు నియోజకవర్గంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో 146 గ్రామాలకు సుమారు 108 కిలోమీటర్లు రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో రైతాంగానికి సంబంధించి పుంత రోడ్ల నిర్మాణాలు జరిపామన్నారు. జల జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి నీళ్లు పంపించి ఆ గ్రామంలో నుంచి ఇంటింటికి పంపించాలని విధంగా ఒక యాక్షన్ ప్లాన్ కూడా తీసుకుని 100 కోట్ల రూపాయల వ్యయంతో విజ్జేశ్వరం నుండి నేరుగా మన పాలకొల్లుకు నియోజకవర్గంలోని గ్రామాలకు మంచి నీటి సరపరా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ చేస్తున్న అభివృద్ధి మారుమూల గ్రామానికి వెళ్ళిన ఏం మారుమూల ప్రాంతానికి వెళ్ళిన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దానికి ఉదాహరణ 2500 కోట్ల రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ దగ్గర 6504 కి. మీ రోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చూడటం జరుగుతున్నదన్నారు. అభివృద్ధి సంక్షేమం అజెండా గా పని చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోనూ విజయం చేకూర్చాలని మంత్రి రామానాయుడు కోరారు. ఎ ఎమ్ సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ పి రామభద్రరాజు టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కె రోజారమణి కూటమి నాయకులు వై పద్మారావు జె కుమార్ యు కపర్ది సాయిరాజు జీవీ పి బాబు పీతల శ్రీనివాస్ కె గౌరు నాయుడు పి రజని కుమార్ జి సూర్యనారాయణ రాజు పి తులసీరావు దేవళ్ళ రామకోటి కుక్కల సత్యనారాయణ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# బ్యాంకు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన యువకుడు

– ఒకేసారి మూడు బ్యాంకుల్లో ఉద్యోగం సాధించిన గురుగుబెల్లి రవికిరణ్

– హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన ఎంపీపీ కిల్లి ఉషారాణి , నాగేశ్వర రావు, గ్రామస్తులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన గురుగుబెల్లి రవికుమార్ 2025 లో నిర్వహించిన బ్యాంకు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి అరుదైన విజయాన్ని సాధించాడు. కృషి ,పట్టదలతో ఒకేసారి మూడు బ్యాంకుల్లో ఉద్యోగ అవకాశాలను పొందడం విశేషం. బ్యాంక్ ఆఫ్ బరోడా ( పి. ఓ),యూనియన్ బ్యాంక్ ఆఫ్ తెలంగాణ లో క్లర్క్ ,తెలంగాణ గ్రామీణ ప్రొబేషనరీ ఆఫీసర్ ( పి. ఓ) ఉద్యోగాలను సాధించాడు. ఈయన తండ్రి గురుగుబెల్లి సత్యన్నారాయణ,తల్లి రాధ. ఒకే సంవ త్స రంలో మూడు బ్యాంకులో ఉద్యోగాలకు ఎంపిక కావడం అతని ప్రతిభకు నిదర్శనమని కుటుంబ సభ్యులు ,ఎంపిపి కిల్లి ఉషారాణి నాగేశ్వర రావు , రిటైర్డ్ ఉపాద్యాయులు గురుగుబెల్లి అప్పలనాయుడు , అన్నమయ్య జిల్లా ఏ.డి వై.వి రమణ మూర్తి, రైల్వే ఇంజినీర్ నారాయణ రావు ,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. రవికుమార్ కృషి ,పట్టుదల యువతకు ఆదర్శం కావాలన్నారు. వీటితోపాటు మరో మూడు ఉద్యోగాలకు ఎంపిక అయ్యేందుకు ఇంటర్వ్యూలు పెండింగ్ లో ఉన్నాయని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు

# వైసీపీ కాకినాడ జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శిగా రాచర్ల రమేష్

--అభినందించిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు,బదిరెడ్డి గోవింద్



**కాకినాడ జిల్లా మార్చి 09(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన రాచర్ల రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో వైసీపీ అధిష్టానం నియమించడంతో కిర్లంపూడిలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాచర్ల రమేష్ ని గిరిబాబు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా గిరిబాబు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని రమేష్ కి సూచించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం కష్టపడి పని చేస్తానని,నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా రాచర్ల రమేష్ ని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,పేకల జాన్ బాబు,సఖిరెడ్డి బుజ్జి ,లోగీసు శేఖర్,సిరిపురపు రాజేష్ తదితరులు అభినందించారు.

# సాదాసీదాగా ముగిసిన మండల సర్వ సభ్య సమావేశం





**దువ్వూరు, మార్చి 09 ( ప్రజా జ్యోతి ) :** ప్రజా సమస్యల పరి ష్కారం కోసం నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా ముగించారు. దువ్వూరు మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో మండలంలోని సమస్యలపై విన్నవించుకుంటే సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు.గుడిపాడు సర్పంచ్ మాబు షరీఫ్ విద్యుత్ శాఖ అధికారికి తమ పంచాయతీలోని పలు సమస్యలు గురించి తెలిపారు.అలాగే రైతులకు పొలం మోటార్లకు 9 గంటలు ఉండేలా చూడాలని ప్రజా ప్రతినిధులు గళం విప్పారు.అలాగే కేసి కెనాల్ ఏప్రిల్ నెల చివరి వరకు నీరు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇంటి పన్నులు రాబడి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కొరకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి, మండలంలోని వివిధ శాఖల అధికారులు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బనగానపల్లె ప్యాపిలి ప్రధాన రహదారిలో సాదుకొట్టం వద్ద బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**బనగానపల్లె (ప్రతినిధి )ప్రజా జ్యోతి మార్చి = 9 :** తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ ఏర్పాటు = రూ.12 లక్షల సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మించి ప్రారంభించిన బిసి రాజారెడ్డి పడమటి పల్లెల ప్రధాన రహదారిలో సాదుకొట్టం గ్రామం వద్ద సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. బనగానపల్లె – ప్యాపిలి ప్రధాన రహదారిలో సాదుకొట్టం గ్రామం వద్ద తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం రూ.12 లక్షల సొంత నిధులతో బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. సోమవారం సాయంత్రం సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ ప్రధాన రహదారి వెంట ప్యాపిలి, డోన్ , యాగంటి తదితర ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయని, అలాగే ద్విచక్రవాహదారులు, ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి కి వెళ్లే భక్తుల సౌకర్యార్థం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా ఈ ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. ముఖ్యంగా నీటిని చాలా మంది దుర్వినియోగం చేస్తుండడం సరైన పద్ధతి కాదన్నారు. మానవ జీవితానికి నీటి వనరు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతోనే ప్రధాన రహదారుల్లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గోర్లగుట్ట , మద్దిలేటి స్వామి క్షేత్రం, గాజులపల్లి సమీపంలో, బనగానపల్లె అయ్యప్ప స్వామి ఆలయం వద్ద, సాధుకొట్టం వద్ద మొత్తం ఐదు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. వాటి నిర్వహణ బాధ్యత, కరెంట్ బిల్లులు సొంత డబ్బులతో చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రార్థనా మందిరాలు, ప్రభుత్వ హాస్టల్లో ఇప్పటివరకు 10 కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, విద్యార్థిని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజారెడ్డి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పడమటి పల్లెల ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తకు భరోసా ఎమ్మెల్యే బీవీ



**నందవరం మార్చ్ 09(ప్రజా జ్యోతి ):** నాగలదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మహబూబ్ బాషా భార్య అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు, మండల కన్వీనర్ ఖాసిం వలి, జబ్బర్, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ అమలుపై రాజ్యసభలో ప్రశ్నించిన సానా సతీష్ బాబు




**కాకినాడ జిల్లా మార్చి 09(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) అమలు గురించి రాజ్యసభలో ప్రశ్నించారు.దీనికి సమాధానంగా కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం 2025--26 కేంద్ర బడ్జెట్‌లో రూ.1 లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఈ నిధి ద్వారా దేశంలోని పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు అందించనున్నారు.ఈ ఫండ్ మూడు ప్రధాన రంగాల్లో ప్రాజెక్టులకు ఉపయోగపడుతుంది. అవి సిటీస్ యాజ్ గ్రోత్ హబ్‌లు, నగరాల పునర్నిర్మాణం, నీరు మరియు పారిశుద్ధ్య రంగం.ఈ పథకం కింద ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం వరకు కేంద్రం నిధులు అందిస్తుంది.మిగతా నిధుల్లో కనీసం 50 శాతం బాండ్లు,బ్యాంకు రుణాలు లేదా పీపీపీ విధానంలో సమీకరించాలని ప్రభుత్వం తెలిపింది.ఈ ఫండ్‌కు 2026 ఫిబ్రవరి 13న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం అమలు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ఈ ప్రశ్న ద్వారా ఆంధ్ర ప్రదే శ్‌లోని నగరాలు ఈ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా ఎలా లాభపడతాయో తెలుసుకోవాలని ఎంపీ సానా సతీష్ బాబు కోరారు.

# గిరిజన రైతుల భూ ఆక్రమణపై డిప్యూటీ తాసిల్దార్ కు నేరేడువలస గ్రామ రైతులు ఫిర్యాదు






. **అనంతగిరిమండలం.మార్చి9.ప్రజాజ్యోతి న్యూస్.:** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. భీం పోలు పంచాయతీ పరిధి నేరేడు వలస గ్రామ గిరిజన రైతుల వ్యవసాయ భూములను గిరిజన నేతర వ్యాపారి కందుమాల సత్యనారాయణ చౌదరి ఆక్రమించారని ఫిర్యాదులో పేర్కొంటూ సోమవారం నాడు అనంతగిరి తాలూకా డిప్యూటీ తాసిల్దార్ కు గ్రామ రైతులు వార్డు మెంబర్ జన్ని లక్ష్మణరావు. పరదేశి గంగరాజు. కే.పెంటయ్య పి చిన్నయ్య జి. సింహాచలం. తదితరులు ఫిర్యాదు చేశారు. అనంతరంస్థానిక విలేకరులతో రైతులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 102. లో ఉన్న 11. ఎకరాలు సాగుభూమి 11.మంది రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని ప్రస్తుతం సాగు చేస్తున్న భూమి ప్రభుత్వ భూమిగా రికార్డులలో నమోదయ్యి ఉందని అయినప్పటికీ పూర్వకాలం నుండి నేటి వరకు రైతులు సాగులో ఉన్నారని. కానీ చౌదరిఅనే వ్యక్తి ఈ మధ్యకాలంలో భూమి తనకు సంబంధించిందని భూమి విడిచిపెట్టి వెళ్లిపోవాలని రైతులకు హుకుం జారీ చేస్తూ భూములను ఆక్రమించి యంత్రాలతో పూర్తిగా చదును చేసి పామాయిల్ మొక్కలు నాటి వేశారని రైతులు తీవ్రంగా ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు చేస్తున్న భూములకు భూముల వ్యాపారి చౌదరికి ఎటువంటి సంబంధం లేదని అయినప్పటికీ పలు ఇబ్బందులకు గురి చేస్తూ అన్యాయంగా మమ్మల్ని బెదిరిస్తున్నారని రైతులు తెలిపారు. రైతుల ఫిర్యాదు పై డిప్యూటీ తాసిల్దారును ప్రజా జ్యోతి వివరణ కోరగా ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారి వెల్లడించారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

### – టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్



**నందవరం మార్చ్ 09(ప్రజా జ్యోతి ):** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పొందిన వడ్డగిరి నరసింహులు,దేవేంద్ర, మాధవరావు దేశాయ్ ని శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పేద ప్రజలు అనారోగ్యాలకు తమ సంపాదనను ఖర్చు చేసుకుంటున్నారని,వైద్య ఖర్చులతో చాలా కుటుంబాలు అప్పుల ఊబిలో ఇరుక్కుపోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు. పేదలు వైద్యం కోసం ఖర్చు చేసిన ఆర్థిక భారాన్ని కూటమి ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలంలో వందల మంది పేద ప్రజలకు కోట్ల రూపాయలను అందించామన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి,అదేవిధంగా ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో సహకారం అందించిన మాధవరావు దేశయ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ

**నందవరం మార్చ్ 09 (ప్రజాజ్యోతి ):** రాయచోటి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యేబి.వి. జయ నాగేశ్వర రెడ్డి. గ్రామ సభలో మొదటగా ఎమ్మెల్యే గ్రామంలోని వ్యవసాయ భూములను సందర్శించి రైతులతో కలిసి భూమి సర్వే మరియు సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, వీఆర్‌ఓ మరియు ఎంఆర్‌ఓలతో మాట్లాడి భూ వివరాలపై సమీక్షించారు.తదుపరి రైతులకు ప్రభుత్వం లోగోతో ముద్రించబడిన పట్టాదారు పాస్‌బుక్స్ ను ఎమ్మెల్యే బీవీ జై నాగేశ్వర్ రెడ్డి,తాసిల్దార్ కే శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు భూ హక్కుల పరిరక్షణలో పట్టాదారు పాస్‌బుక్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం గ్రామంలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి కొత్త డ్రైనేజ్ వ్యవస్థలు, రోడ్ల నిర్మాణంపై అధికారులకు సూచనలు





చేశారు.తరువాత గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, మాజీ జిల్లా వైస్ చైర్మన్ పుష్పవతి, రైస్ మిల్ అసోసియేషన్ నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ గోపాల్, మండల కన్వీనర్ ఖాసీం వలి, గ్రామ నాయకులు రామకృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఈఓఆర్‌డీ, రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను ఊరికి దూరంగా తరలించాలి

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఆర్ఓ కు వినతి.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (ప్రజా జ్యోతి) :** సోమవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో సేకరించిన చెత్తను డంపు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను ఊరికి దూరంగా తరలించి ప్రజల ప్రాణాలను పర్యావరణాన్ని కాపాడాలని కడప డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాటాడుతూ.... బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో దాదాపు లక్ష పైబడి జనాభా నివసిస్తున్నారని, 30 వేల కుటుంబాల వారు మున్సిపాలిటీ పరిధిలో జీవనం సాగిస్తున్నారని వీరి ద్వారా ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను మున్సిపాలిటీ సిబ్బంది



సేకరించి బద్వేలు పట్టణానికే తలమానికంగా ఉన్న అతి ప్రాచీన పురాతన శివాలయం గా పేరుందిన రూపరాంపేట శివాలయం,నిత్యం ప్రజలు 18 వ వార్డు సుందరయ్య కాలనీకి సమీపాన ఎటువంటి రక్షణ ప్రహరీ గోడ లేకుండా విచ్చలవిడిగా డంపు చేయడం డంపు చేసిన పెద్ద పెద్ద వ్యర్థాల కుప్పల ద్వారా భరించలేని దుర్వాసన వస్తున్నడం, వ్యర్థాల కుప్పలకు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగలు నిరంతరం వ్యాపిస్తూ గాలిలో విష వాయువులు కలిసి దగ్గరగా నివాసాలున్న ప్రజలు నిత్యం ఏదో ఒక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వేలాది రూపాయలు హాస్పిటలకు ఖర్చు చేస్తూ, దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్,టీబీ,ఆస్తమా, శ్వాసక్వాస,అలర్జీ తదితర వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారని, పర్యావరణానికి హాని కలిగించి ప్రజల ప్రాణాలను హరిస్తున్న డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టణానికి దూరంగా తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ సహాయ కార్యదర్శి ఎస్కే ఆదిల్ పట్టణ ఎస్కే ఫాతిమా నాగేశ్వరి స్నేహలత కడప నగర కార్యదర్శి విజయ్ నగర ఉపాధ్యక్షులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే దీజ్ ధ్యేయం.

## గొంటువారిపల్లెలో రామచంద్ర యాదవ్ ధీమా..!

**పోరుమామిళ్ల అర్బన్ కాశినాయన మార్చి 9(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో బిసివై పార్టీ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్నాయి. రాష్ట్ర బిసివై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు.బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని గొంటువారిపల్లె గ్రామంలో రేగులగడ్డ కుటుంబంలో నిర్వహించిన కేశ ఖండన కార్యక్రమానికి బిసివై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.అంతకు ముందు ఆయన పోరుమామిళ్ల పట్టణానికి చేరుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నాయకులు, కార్యకర్తలతో కలిసి గొంటువారిపల్లె గ్రామానికి చేరుకున్నారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.తరువాత జరిగిన కార్యక్రమంలో బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన దాదాపు 500 మంది నాయకులు, కార్యకర్తలు బిసివై పార్టీలో చేరారు. పార్టీ



కండువా కప్పుకుని వారు బిసివై పార్టీలోకి రావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ నాయకులు వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... కాశినాయన మండలంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. పెద్దల ఆహ్వానం మేరకు ఇప్పటికే మూడు సార్లు ఈ ప్రాంతానికి వచ్చానని, ఇక్కడి ప్రజలతో ముఖ్యంగా బీసీ సోదరులతో కలవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తాను సంకల్పించుకున్నానని తెలిపారు.అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలను, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత ప్రజలను మోసం చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అబద్ధపు మాటలతో ప్రజలను నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచారని ఆరోపించారు.రాష్ట్రంలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కొన్ని వర్గాలకే పరిమితమయ్యాయని, బహుజన వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో ఎప్పుడూ రెడ్డి ప్రభుత్వమో లేదా నాయుడు ప్రభుత్వమో మాత్రమే ఉంటుందా అని ప్రశ్నించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిసి బహుజన శక్తిగా ఎదిగితేనే నిజమైన రాజకీయ మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. బహుజన వర్గాల రాజకీయ శక్తిని పెంచేందుకే బిసివై పార్టీని స్థాపించామని చెప్పారు.రాబోయే రోజుల్లో బద్వేల్ నియోజకవర్గం నుంచే బిసివై పార్టీ బలోపేతం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని విస్తరించి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసివై పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని, ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# పలువురిని పరామర్శించిన వైసీపీ నాయకులు ముదునూరి

### --రమాదేవి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా మార్చి 09( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయంచేయాలనే సంకల్పం ప్రతి ఒక్కరికీ ఉండాలని నియోజకవర్గ వైసీపీ నాయకులు మరియు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ ఫస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు చెప్పారు.మండలంలోని ధర్మవరం గ్రామంలో చిలకలపల్లి రాంబాబు భార్య రమాదేవి ఇటీవల ఆకాల మృతి చెందారు.దీంతో విషయం తెలుసుకున్న మురళీ రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు.భవిష్యత్తులో రాంబాబు ఇద్దరు పిల్లలకు ఏ అవసరం వచ్చినా తమ ట్రస్ట్ నుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.అలాగే మర్రి రాముడు భార్య లక్ష్మి కుటుంబాన్ని,తూపాటి బుల్లచ్చయ్య భార్య పల్లయమ్మ కుటుంబీకులను కూడా పరామర్శించి ఆయా కుటుంబాల వారికి ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి శేషయ్య,మర్రి సుబ్బారావు,పోకనాటి నూకరాజు,జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# సమాజం సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### సోమ రౌతు చంద్రమౌళి



**కాకినాడ జిల్లా మార్చి 09( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** సమాజంలో సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కత్తిపూడి బుచ్చి సీతయమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి అన్నారు. రౌతులపూడి లో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 200 మంది గర్భిణీలకు ప్రతి నెల ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఆదేశాల మేరకు కత్తిపూడి బుచ్చి సీతయమ్మ సత్రం ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చంద్రమౌళి తెలిపారు. సోమవారం రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలకు అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ చంద్రమౌళి, వైద్యులు ప్రారంభించారు. మౌళి మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని సత్రం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉమామహేశ్వర్ రెడ్డి, సౌమ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్లస్ క్లబ్ ఏర్పాటు











## - నూతన లోగోను, ఐడి కార్డులను ఆవిష్కరించిన ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ,ఎస్. ఐ బాలరాజు

**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రెస్ క్లబ్ ఆమదలవలస ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ప్రెస్ క్లబ్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ హాజరై నూతన లోగోను ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు సనపల శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు వమరవిల్లి జగ్గు నాయుడు, కార్యదర్శి బొడ్డేపల్లి రవికుమార్, కార్యదర్శి రెడ్డి తౌడు, కొనసాధికారి పాత్రను రామ్మోహన్ గౌరవ అధ్యక్షులు పేడాడ పూర్ణారావు తదితరులు పాల్గొన్నారు .అదేవిధంగా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ నూతన లోగోతో ఆమదాలవలస ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డులు ఆమదారంవలస సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆమదాలవలస లోగో స్టిక్కర్లను ప్రెస్ సోదరుల యొక్క వాహనంలపై అంటించుటకు స్టిక్కర్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి. ఐ సత్యనారాయణ మాట్లాడుతూ సమాజానికి నిజమైన సమాచారాన్ని చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. మీడియా ప్రతినిధులు , పోలీసులు సమన్వయంతో ఉంటే ప్రజా సమస్యలకు మరింత పరిష్కారం లభిస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థ ఎప్పుడూ ప్రజలకు ,మీడియాకు అందబాటులో ఉంటుందని ,ఫ్రెండ్లీ పోలీస్ గా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ నూతన లోగో ఆవిష్కరణ ద్వారా ఆమదాలవలస ప్రెస్ క్లబ్ కొత్త దిశగా ముందడుగు వేసిందని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ బాలరాజు మాట్లాడుతూ పాత్రికేయులు సమాజానికి దిక్సూచి వంటి వారని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా నడిపించే శక్తి మీడియాకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సీనియర్ పాత్రికేయులు సనపల రాజు , బిగ్ టీవీ రిపోర్టర్ ఆర్ రాంబాబు, సాక్షి రిపోర్టర్ నందు , ఎన్టీవీ రిపోర్టర్ ధవళ శ్రీనివాస్ , ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

**తాళ్లపూడి, మార్చి 9, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామానికి చెందినముప్పిడి కిరణ్ కుమార్ తన భార్యతో కలిసి ఆటోలో వస్తుండగా దూబచర్ల హైవేపైవేగంగా వెనుక నుంచి వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడిన సంఘటనలో భార్యాభర్తలు ఇద్దరు గాయాలుపాలై హాస్పటల్లో చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకొని తమతో కలిసి చదువుకున్న మిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసి వారికి అండగా ఉండాలని 2005 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థికి 25000 వేలరూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ తో పాటుగా తన భార్యకు కూడా శరీరమంతా గాయాలయ్యి దాదాపు నెల రోజుల పాటు లేచి నడవలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. కారు వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరికీ శరీరమంతా తీవ్ర గాయాలు కావడంతో పాటుగా ఆటో కూడా దెబ్బతిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మెడిసిన్, వైద్య ఖర్చులతో పాటుగా కుటుంబ పోషణ నిమిత్తం తమ పదో తరగతి బ్యాచ్ నుంచి 25 వేల రూపాయలు సేకరించామన్నారు. తమ బ్యాచ్ లోని మిత్రులకు ఎవరికైనా ఆపద వచ్చినా స్పందిస్తామని, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తోటివిద్యార్థుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి బ్యాచ్ మిత్రుల ద్వారా ప్రతి నెలా కొంత అమౌంట్ సేకరించి జాయింట్ అకౌంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సహాయం చేసిన తన స్నేహితులకు కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఊబా రాములవ, గెద్దం గణేష్, పిల్లి వెంకటరమణ, తోట నాగభూషణం, సనపల రాజశేఖర్, అక్కాబత్తుల నవీన్, కూన వెంకటేష్ పాల్గొన్నారు



# ఎమ్మెల్యే చేతుల మీదుగా మై టిడిపి యాప్ ఫ్లెక్సీలు విడుదల




**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా మై టిడిపి యాప్ ఫ్లెక్సీలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా" బచ్చల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య, ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తల సోనాక్షిని ఆదుకున్న ఫ్రెండ్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి మార్చి 9**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అయినాపురానికి చెందిన గుత్తల రాంబాబు కుమార్తె గుత్తల సోనాక్షి 3 సంవత్సరాల పాప ఆడుకుంటూ పొయ్యిలో పడి శరీరం కాలి తీవ్ర గాయాలు అవడం వలన కుటుంబ సభ్యులు చికిత్స చేయించడానికి అర్థిక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఫ్రెండ్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ వారు ముందుకు వచ్చి వారు స్వచ్ఛందంగా ఈ గ్రూప్ సభ్యులు మరియు కొంత మంది దాతల సహకారంతో 40వేల రూపాయలు ఈరోజు వారికి అందించడం జరిగింది.ఈ విధంగా ఈ నెలలో వివిధ రకాల ఇబ్బందులు పడుతున్న వారికి 2 లక్షల 50 వేలు ఈ నెల రోజులలో ఇవ్వడం జరిగింది అని ఫ్రెండ్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ముఖ్యం సభ్యులు నాగా బత్తుల అవినాష్ ( జాను) తొండవరం,ముడిదుడ్డి రాము( చెయ్యేరు) బూసి రాంబాబు ( పల్లంకుర్రు)లు పత్రికా ముఖంగా తెలిపారు.ధాతల సహాయ సహకారాలు వల్లే మేము ఈ విధమైన కార్యక్రమాలు చేయగలుతున్నాం అని వారు తెలిపారు.

# రాయలసీమ 108 కాంట్రాక్టు ఉద్యోగుల ఆత్మీయ కలయిక




**మార్చ్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డు లో వున్న గోల్డెన్ పార్కు నందు సిఐటియు అనుబంధ ఆంధ్రప్రదేశ్ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ ఉద్యోగుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, భవ్య కంపెనీ, 108 ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే సమర్థవంతంగా విధులు నిర్వహించ వచ్చని వివరించారు. 108 ఉద్యోగుల ప్రాథమిక విధి అత్యవసర లేదా ప్రాణాపాయ స్థితిలో వున్నవారి ప్రాణాలు కాపాడమేనని, ఇందుకోసం సిబ్బంది 2 షిఫ్ట్ లలో పని చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు, ఇంక్రిమెంట్లు, ఈఎస్ఐ, పీఎఫ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచిన 4 వేల రూపాయల జీతాలు అందుతున్నాయా, అధికారుల ఒత్తిడి, కాంట్రాక్టు ఉద్యోగుల అపోహలు తెలుసుకుని వాటికి సంబంధించి భవ్య కంపెనీ వారికి సూచనలు చేయడం, అవసరమైన పక్షంలో ప్రభుత్వానికి నివేదిక అందించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని వివరించారు. ఈ ప్రభుత్వ హయాంలో 108 సిబ్బంది రెస్పాన్స్ టైం 20 నుండి 18 నిమిషాలకు తగ్గడం ఈఎంటి పైలట్, ఎమర్జెన్సీ టెక్నీషియన్ ల సమిష్టి కృషికి నిదర్శనమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిన జీఓను కూటమి ప్రభుత్వం తెచ్చిందని, దీని ద్వారా ఉద్యోగుల అలవెన్సులు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం నుండి అందే అలవెన్సులు సిబ్బంది అందేలా చూడటంతో పాటు, జాబ్ సెక్యూరిటీ విషయంలో కూడా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ట్రెజరర్ శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహేష్, రాయలసీమ జోన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు శివ, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రమణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు మహేష్ అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఏజెన్సీ డి ఈ ఓ



**చింతూరు మార్చి 9ప్రజాజ్యోతి :** చింతూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తున్న, ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఏజెన్సీ జిల్లా విద్యాశాఖ అధికారి(డిఈఓ ) నాగమల్లేశ్వరరావు సోమవారం సందర్శించి,తనిఖీ నిర్వహించారు. 193 మంది విద్యార్థులకు గాను 176 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో అన్ని సౌకర్యాలతో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. డిఈఓ వెంట చీఫ్ సూపర్నిడెంట్ సన్యాసిరావు, డిపార్ట్మెంటల్ అధికారులు ఆదయ్య పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ విజేతలకు బహుమతులు




**ఆళ్లగడ్డ మార్చి 09 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఫిబ్రవరి నెల లో నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్ష లో ఆళ్లగడ్డ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు ఈరోజు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతి ఎస్ ఎం డి ఫయాజ్ ప్రజ్ఞ స్కూల్ ద్వితీయ బహుమతి ఎస్.కె సోనీ,( శ్రీ రాఘవేంద్ర స్కూల్) బి భార్గవ్ నరసింహ,(శ్రీ చైతన్య స్కూల్) తృతీయ బహుమతి డి చైతన్య కుమార్ ( ఎద్దుల పాపమ్మ స్కూల్) గెలుచుకున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ మరియు కమిటీ మెంబర్స్ ప్రజ్ఞ, శ్రీ రాఘవేంద్ర, శ్రీ చైతన్య ,ఎద్దుల పాపమ్మ స్కూల్స్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.విద్యార్థులతో మాట్లాడుతూ మేము చదువుకునేటప్పుడు ఏడో తరగతికి కూడా పబ్లిక్ పరీక్ష ఉండేదని ఇప్పుడు అది పోయి కేవలం పదో తరగతి మాత్రమే జరుగుతుందని అన్నారు అప్పట్లో బాగా కష్టపడి చదువుకునే వాళ్లమని కానీ ఇప్పుడు విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు, సోషల్ మీడియాకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఇవన్నీ పక్కనపెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని బాగా చదువుకుంటేనే ఈ సమాజంలో నీకంటూ ఒక స్థాయి ఉంటుందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ఇలానే పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యార్థుల్లో భయం పోగొట్టడం కోసం ఈ టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందని చదివే చదువులో రాసే పరీక్షలు మెలకువలు తెలుస్తాయని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ సంతోష్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.


# ఎస్టి కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత దంపతులచేతులమీదుగా జెకె సిటీ ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు...




**చింతూరు....మార్చి..9ప్రజాజ్యోతి :**ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్ల సునీత దంపతుల చేతుల మీదుగా జెకె సీట్ ట్రెస్ట్ ఆధ్వర్యంలో సోమవారం తాగునీటి బోరు ను ఏర్పాటు చేయడం జరిగింది. చింతూరు మండలానికి విచ్చేసిన గొర్ల సునీత దంపతులను చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ జమాల్ ఖాన్ శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూనవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కరరావు , రంపచోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుపులేటి సాల్మన్ రాజు , మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మంగవేణి , మండల ప్రధాన కార్యదర్శి సావిత్రి , చింతూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం ముత్తయ్య , ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , చింతూరు మాజీ సర్పంచ్ సోడే శ్రీనివాసరావు, మడివి కన్నయ్య , జెకె సిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుంది

## - ఎమ్మెల్యే నంద్యాల




**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన 25 వ విడత 59 మంది లబ్ధిదారులకు 53 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం "ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్" దిశగా దృఢంగా ముందుకు సాగుతోంది. పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య,కౌన్సిలర్ కమాల్ బాషా,మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు!



**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాల పాలైన ఘటన సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి ఔట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... చాపాడు మండలం చెంచుపల్లి గ్రామానికి చెందిన చక్రకోళ్ల పాములేటి సోమవారం తన స్వంత పని నిమిత్తం ప్రొద్దుటూరు కు వచ్చి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో తమ ఇంటికి వెళు చుండగా సుధ థియేటర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలైనట్టు వివరించారు. గమనించిన అక్కడున్న స్థానికులు ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. సంఘటనపై జిల్లా ఆసుపత్రిలో అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నామన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

వైయస్సార్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.





**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 156 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వచ్చి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి విచారించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు.

**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు...**పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలి

– ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ అర్హుడికి చేరేలా కృషి చేయాలి

– రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



**బూర్జ ,ప్రజాజ్యోతి న్యూస్ :**బూర్జ మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆముదాలవలస శాసనసభ్యులు , రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.మండలంలో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య మరియు వైద్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ సిపిఐ కరపత్రాలు



**బనగానపల్లె ( ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 9** : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా ఈరోజు బనగానపల్లె పట్టణం పాత బస్టాండ్ ప్రాంతం లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరించడం జరిగింది ఈ కాయక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు శివనాగయ్య హోటల్ రాముడు మహిళా సమాఖ్య మండల కార్యదర్శి స్వరూప నర్సమ్మ పాల్గొన్నారు

# పకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా నేల సారవంతం!

**పకృతి వ్యవసాయ పద్దతులను అనుసరిస్తే ప్రతి రైతుకు లాభసాటి వ్యవసాయం**

**ఆఫ్ మూన్ (అర్ధ చంద్రాకార పద్దతుల ద్వారా పంటలు సాగు చేస్తే నేల కోత జరగకుండా పంటలను కాపాడుకోవచ్చు. – మండల వ్యవసాయ అధికారి క్రిష్ణారెడ్డి.**

**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : కడప జిల్లా ముద్దనూరు డివిజన్ ముద్దనూరు మండలం బడుగువారిపల్లి గ్రామంలో రమణయ్య అనే రైతు పొలంలో ఆఫ్ మూన్ మోడల్ పైన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యం లో శిక్షణ ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా అనంతపురం లో క్యాడర్స్ కి చీఫ్ టెక్నికల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్ ద్వారా శిక్షణ పొంది కడప జిల్లాలో ప్రతి డివిజన్లో ఈ హాఫ్ మూన్ మోడల్ ఇంప్లిమెంటేషన్ చేయాలని ఉద్దేశంతో ఈరోజు ఈ గ్రామంలో శిక్షణ ఇచ్చి డెమో చేయడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ముఖ్య ఉదేశం గురించి మండలంలో చేస్తున్న మోడల్స్ గురించి అలాగే సార వంతమైన మంచి నేల గురించి తెలియజేసి ప్రకృతి వ్యవసాయము ను ప్రోత్సహిస్తూ మాట్లాడటం జరిగినది. ఈ ఆఫ్ మూన్ మోడల్ ముఖ్య ఉద్దేశం అర్థ చంద్రాకారం అనగా ప్రధానంగా వర్షాధార భూములు మరియు బీడు భూములలో వాలుగా ఉన్న ప్రాంతంలో ఈ మోడలు చేయొచ్చు ఈ మోడల్ యొక్క ఉపయోగం వాలుగా ఉన్న ప్రాంతం నుండి వివిధ దారులతో వాగుల ద్వారా నీరు అనేది వెళ్లిపోవడం జరుగుతుంది అలాగే పంట పండడానికి వీలుపడకుండా ఉండేవిధంగా పొలాలు అడవిగా బంజర భూములుగా తయారవుతాయి, కావున నీటిని నిలుపుదల చేయడానికి ఈ అర్ధచంద్రాకారం ద్వారా సాధ్యపడును ముఖ్యంగా ఇలా చేసుకోవడం వలన మన పొలంలోనే నిలుపుదల చేసి అలాగే సారవంతమైన మట్టిని నిలుపుదల చేయగలుగుతాం తిరిగి వాటి ద్వారా పంటలు పెట్టడానికి వీలుగా ఉంటుంది ముఖ్యంగా ఉష్ణోగ్రతను తగ్గింప చేయగలుగుతాము. తిరిగి యధావిధిగా బీడు భూములుగా ఉన్న వాటిని సాగులోకి తీసుకురావడానికి సాధ్యపడుతుంది అలాగే ఈ అర్ధ చంద్ర ఆకారంలో పత్తి, కంది,ఆముదం, సజ్జ ,అనప ఇలాంటి పంటలు విత్తన గుళికలుగా తయారుచేసి విత్తుకోవడానికి వీలు పడుతుంది .ఈ పంటలతో తక్కువ నీటి ద్వారాతో ఎక్కువ కాలం వరకు పంటలు దిగుబడి తీసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముద్దనూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మార్చి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** :8 మార్చి ఆదివారం రాత్రి ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు కొవ్వూరు జయమ్మ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు, అమరాపురం జ్యోతిర్మయి లకు ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేసి సగౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి భారతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ కొవ్వూరు జయమ్మ రెండు దఫాలు ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్ గా ప్రజాసేవలో తరించారని ప్రొద్దుటూరు రెడ్డి సేవా సంఘం మహిళా అధ్యక్షురాలుగా విశేషమైన సేవలు అందించారని 20 సంవత్సరాలు పైగా ఇన్నర్ వీల్ క్లబ్ ప్రొద్దుటూరు సభ్యురాలుగా కొనసాగుతూ అటు సామాజిక ఇటు ఆధ్యాత్మిక సేవలే కాకుండా భర్త కొవ్వూరు రమేష్ రెడ్డి చేసే విభిన్న రంగాలలో విశిష్ట సేవలకు సంపూర్ణ సహకారమందిస్తూ ఉత్తమ ఇల్లాలుగా నాయకురాలుగా సామాజిక సేవకురాలిగా భావితరాలకు ఆదర్శనీయంగా నిలిచారని ఖాదరబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు అమరాపురం జ్యోతిర్మయి ఉపాధ్యాయురాలుగా వృత్తి చేపట్టినప్పటి నుండి పాఠశాలలు కోవెలలుగా విద్యార్థులే దేవుళ్ళుగా భావించి పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ భర్త గండూరు శ్రీధర శర్మ గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులుగా సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగాలలో పర్యావరణ పరిరక్షణకు పేద ప్రజల ఆరోగ్యానికి ఆయన చేసే సేవలకు అనారోగ్యంతో క్యాన్సర్ బాధితురాలిగా బాధపడుతున్న భర్తకు సహకారం అందిస్తూ సమాజానికి తమ వంతుగా చేయూతను అందించాలని తలంచి భావితరాలకు ఆదర్శనీయంగా నిలిచారని ఈ ఇరువురు మహిళలు విభిన్న రంగాలలో చేస్తున్న విశేష సేవలను గుర్తించి సేవాభివందనములతో గౌరవంగా ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేయడం అభిలషణీయమని వీరి సేవలు పావి తరాలకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు వీరితోపాటు ముఖ్య అతిధులు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి భారతి వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి, సభ్యురాలు దీనా మార్గరెట్, మనిశయన కళ్యాణి, సుగుణ కోనేటి, సునంద జి, భారతీదేవి కృష్ణ సౌమ్య శ్వేత స్వాతి జి హరిప్రియ లను సాంప్రదాయ పద్ధతిలో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలి




**(పెద్దవడుగూరు, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 9)** : ఆర్డిటికి సంబంధించిన ఎఫ్సీఆర్ ఏను రెన్యూవల్ చేయాలని అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఉరవకొండ సమన్వయకర్త విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణయ్ యూత్ హరి అలియాస్ హరినాథ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మొదటి దశకములోనే పేదలకు సేవలు చేయడానికి మహారాష్ట్రలోని మన్మాడుకు 1952లోనే ఫాదర్ విన్సెంట్ పెర్రర్ వచ్చారని, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాకు 1969 లో రావడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 56 సంవత్సరాలుగా విపరీతంగా అన్ని రంగాల్లోనూ సేవలందించిన ఆర్డీటీ సంస్థని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం బాధాకరమన్నారు. రామకృష్ణతో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవులు మాట్లాడుతూ పేదలకు సేవలందిస్తున్న ఆర్డిటి సంస్థను కాపాడాల్సిన బాధ్యత అతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై బాధ్యత కలదని వారు గుర్తు చేశారు. గత 50 సంవత్సరాలుగా పేదలకు వివిధ సేవలు అందిస్తున్న వాటి కార్యక్రమాలను ఆపడం ఎంతవరకు సమంజసమని తెలిపారు.

# ఐటీడీఏ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన టీడీపీ నాయకులు



**కూనవరం ప్రజాజ్యోతి మార్చి09** : కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డిని కూనవరం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కూనవరం మండలంలోని గిరిజన ప్రాంతాలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యడవల్లి భాస్కర్ రావు, కూనవరం టీడీపీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, కూనవరం టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, గ్రామశాఖ అధ్యక్షులు బట్టు భాస్కర్ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోడే మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**పాలకొండ , ప్రజాజ్యోతి న్యూస్:**పాలకొండ మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మలగుంట శంకరరావు కుమారుని వివాహం ఇటీవల అంగరంగవైభవంగా జరిగింది. ఆ సమయంలో మాజీ స్పీకర్,రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం క్యాంప్ లో ఉండటం వలన ఆ వివాహానికి హాజరు కాలేకపోయారు. దీంతో వారి ఆహ్వానం మేరకు సోమవారం సాయంత్రం పాలకొండ లోని ఆయన నివాసానికి వెళ్లి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండలం నాయకులు మరియు పాలకొండ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు

# కృష్ణ ప్రసాద్ కుటుంబానికి మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ



**పాలకొండ , ప్రజాజ్యోతి న్యూస్:**పాలకొండ పరిధిలో పైడి కృష్ణప్రసాద్ కుటుంబాన్ని మాజీ స్పీకర్ , రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పారమస్తించాడు. కృష్ణ ప్రసాద్ అనారోగ్యంతో బాధ పడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని కలిసి పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు , బూర్జ మండల నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీ.ఐ బాల మద్దిలేటి



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం చింతకొమ్మదిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి ఊటుకూరు ఆర్టీఓ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, యూనిఫామ్ ధరించి ఆటో నడపాలని తెలిపారు. అలాగే తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలని, డ్రైవర్ సీటు పక్కన అదనపు సీట్లు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీ.ఐ బాల మద్దిలేటి హెచ్చరించారు.

## జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం.

క్షేత్రస్థాయిలో ఉద్యమంలా తీసుకెళ్తున్న
రాయచోటి జనసేన పార్టీ ముఖ్య నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి.



**రామాపురం మార్చి 09 ప్రజా జ్యోతి :** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని క్షేత్రస్థాయిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరిస్తూ ఉత్సాహంగా ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని పనిచేస్తున్నామని రాయచోటి జనసేన పార్టీ ముఖ్య నాయకులు అన్నారు. రామాపురం మండలం హసనాపురం గ్రామం పప్పిరెడ్డి గారి పల్లి లో సోమవారం జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చైత్ర స్థాయిలో ఉద్యమల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా 1500 పైగా పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేస్తూ జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతాలను గడపగడపకి వివరిస్తూ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనటువంటి క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయిస్తూ రాయచోటి నియోజకవర్గం లో జనసేన పార్టీని మరింతగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్న మని అన్నారు. గతంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నాలుగు సంవత్సరాల నుంచి 500 రూపాయల ఉండేదని . ఈ సంవత్సరం నుంచి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రమాద బీమా 400 రూపాయలు ప్రవేశపెట్టారన్నారు.. జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకోవడం వలన ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఐదు లక్షల బీమా ఆ కుటుంబానికి వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు ఆసుపత్రి పాలైతే 50 వేల వరకు మెడికల్ పాలసీ వర్తిస్తుందని ప్రమాదవశాత్తు రెండు కళ్ళు లేదా ఒక చెయ్యి కోల్పోయిన లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాళ్లు కోల్పోయిన పరిస్థితుల్లో ఐదు లక్షల వరకు భీమా వర్తిస్తుందని అన్నారు . జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో అవకాశాలతో పాటు పార్టీతో అనుసంధానం ఎల్లప్పుడూ ఉంటుందని అయన అన్నారు.


## రామాపురం మండలానికి 10 ట్రైసైకిళ్లు మంజూరు



**రామాపురం మార్చి 09 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లోని 13 స్వర్ణ గ్రామపంచాయతీ లకు 10 ట్రైసైకిల్ అన్నమయ్య జిల్లా జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి రామాపురం మండలానికి పంపిణీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఇస్ ట్రై సైకిల్ ను ఆయా స్వర్ణ గ్రామాలకు పంపిణీ చేసి గ్రామాల్లో ఉండే చెత్తాచెదారాన్ని చేయుటకు అంబర్సస్ ఏర్పాటు చేశామన్నారు.

# కడప రిమ్స్ కార్మికుల తొలగింపు దుర్మార్గం పద్మావతి హాస్పిటల్ కాంట్రాక్టర్‌ను రద్దు చేయాలి

### పోరుమామిళ్లలో సిఐటియు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన



**పోరుమామిళ్ల అర్బన్ మార్చి 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కడప రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న 111 మంది శానిటేషన్ కార్మికులను, సూపర్వైజర్లను 50 ఏళ్ల వయస్సు సాకుతో అన్యాయంగా తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం పోరుమామిళ్లలోని గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి హాస్పిటల్ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు తీరును నిరసిస్తూ, ఆయన కాంట్రాక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అక్రమ తొలగింపులు 50 ఏళ్లు నిండాయనే సాకుతో 111 మంది అనుభవజ్ఞులైన కార్మికులను విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు.
అవినీతి ఆరోపణలు: ఒక్కో కార్మికుడి నుండి ?2 లక్షల నుంచి ?3 లక్షల వరకు కాంట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నారని, డబ్బు సంపాదనే ధ్యేయంగా పేద కార్మికుల కడుపు కొడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. భైరవ ప్రసాద్ ఆరోపించారు. ఆమరణ నిరాహార దీక్ష విధుల నుంచి తొలగించబడిన కార్మికులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారని, ఒకవేళ కార్మికులకు ఏమైనా ప్రాణాపాయం జరిగితే కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పద్మావతి హాస్పిటల్ కాంట్రాక్టును రద్దు చేసి, కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలి. ఎం. భైరవ ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుప్రభుత్వానికి విన్నపం తొలగించిన 111 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాన్ని చేపడతామని నాయకులు హెచ్చరించారు. భాస్కర్ నాయుడు కాంట్రాక్టర్ సర్టిఫికెట్‌ను రద్దు చేసి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గౌసియాబేగం, సిఐటియు నాయకులు సోమయ్య, బడే పీరా, ఆలీ భాష, రవి, మహబూబ్ పీరా, బిబి మేరీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్అముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.70 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 19 నెలల్లో రూ.11 కోట్ల సీఎంఆర్ ఎఫ్ మంజూరు

మంత్రి కృషితో వెంటనే ఆర్థిక సహాయం మంజూరు కార్యకర్తలకు అండగా నిలుస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి మార్చి 09 ప్రజా జ్యోతి :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 48 మంది లబ్ధిదారులకు రూ 70.00లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు.
సీఎంఆర్ ఎఫ్ ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 19 నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రాయచోటి నియోజకవర్గంకి దాదాపు 11 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ వేడుకల్లో పాల్గొన్న పప్పల రమేష్ కుమార్



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రముఖ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్ జన్మదిన వేడుకలు శ్రీకాకుళం నగరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త ,సామాజికవర్గ నాయకుడు పప్పల రమేష్ కుమార్ పాల్గొని శ్రీధర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మెరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రమేష్ కుమార్ తో పాటు ఏం.విజయ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై మంత్రి సత్వర స్పందన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

రాయచోటి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్.



**రాయచోటి మార్చి 09 ప్రజా జ్యోతి :** రాయ చోటి పట్ట ణంలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవా ణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు..రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## వికసిత్ భారత్ -జి-రాం-జీ పథకంపై "125 రోజుల ఉపాధి హామీ" గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ఏప్రిల్ 2026 నుండి 125 రోజుల పని దినాల కల్పన




**మదనపల్లి మార్చి 9 ప్రజా జ్యోతి :** వికసిత్ భారత్ జి రామ్ జి పతకంపై 125 రోజుల ఉపాధి హామీ గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఉదయం పి జి ఆర్ ఎస్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్భారత్ జి రామ్ జి పథక అమలు తో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయాన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 01 నుంచి విబిజి రామ్ జి అమలు చేస్తుందన్నారు. ప్రస్తుతం జరుతున్న ఉపాధి పనులను ఇంకా పారదర్శకంగా నిర్వహించడం తో పాటు ఉపాధి వేతనదారులకు 125 రోజులు పని కల్పించడం జరుతుందని, రైతుల కు వ్యవసాయ పనుల సమయం లో కూలీల కొరత లేకుండా ఉండేందుకు గాను 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సుస్థిర అభివృద్ధి కి అవసరం అయిన రోడ్లు, కాల్వలు పనులను, రైతులకు ఉపయోగపడే భూమి అభివృద్ధి పనులు, పండ్ల తోటల పనులు ఈ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతాయని తెలిపారు. ఈ పథకానికి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అందుకు గాను మార్చి నెల అఖరు వరకు గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,